కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : గురువారం, 30 మే 2024
సంపుటి: 14, సంచిక: 55, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## రాజాసింగ్‌కు మళ్లీ బెదరింపు కాల్

**చంపేస్తామంటూ వరుస ఫోన్ బెదిరింపులు**

**ఫోన్‌కాల్స్‌పై మరోమారు పోలీసులకు ఫిర్యాదు**



**హైదరాబాద్ మే 29 (నిఘా న్యూస్):** తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు మరోసారి టెర్రరిస్టుల నుంచి బెదిరింపులు వచ్చాయి. పాకిస్తాన్ నెంబర్ల నుంచి పదేపదే బెదిరింపులు రావడంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. అన్ని నెంబర్లు మిగతా2లో..

## పాక్‌లో లోయలో పడిన బస్సు

**28 మంది మృతి 22 మందికి తీవ్ర గాయాలు**




02

# మోడీ గెలిస్తే నేతలకు...
# జైలు ఖాయం

**భారత్‌లోనూ రష్యా పరిస్థితులు.. రష్యాలో పుతిన్ లాగే నియంతృత్వం**

**బిజెపిని ఓడించేందుకే కాంగ్రెస్‌తో పొత్తు**

**కాంగ్రెస్‌తో ఆప్ పొత్తు శాశ్వతంగా ఉండదు**

**నేతలు సత్యంద్ర జైన్, సిసోడియా బీజేపీలో చేరితే వెంటనే బెయిల్**

**ఎన్నికల్లో ఇండియా కూటమిదే విజయం**

**బీజేపీ వస్తే యోగి రాజకీయ జీవితం ముగిసినట్లే**

**మీడియా ఇంటర్వ్యూలో కేజ్రీవాల్ వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ మే 29(నిఘా న్యూస్) ఈ సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే తమ లక్ష్యమని ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ స్పష్టం చేశారు. అందుకే కాంగ్రెస్‌తో జతకట్టామని, ఇది శాశ్వతం కాదని స్పష్టంచేశారు. ప్రస్తుతం దేశంలో నియంత పాలన, గుండాగిరి నడుస్తుంది. దీనికి చరమ గీతం పాడడం కోసమే కాంగ్రెస్ పార్టీతో ఆప్ పొత్తు పెట్టుకుందని ఆయన తెలిపారు. అయితే కాంగ్రెస్ పార్టీతో ఆప్ పొత్తు శాశ్వతంగా ఉండదని ఈ సందర్భంగా కేజ్రీవాల్ కుండ బద్దలు కొట్టారు. బుధవారం విరీడియాకి ఇచ్చిన ఇంటర్వ్యూలో కేజ్రీవాల్ మాట్లాడారు. జూన్ 4వ తేదీన లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో వెలువడ నున్నాయని అందులో ఇండియా కూటమి ఘన విజయం సాధిస్తుందని కేజ్రీవాల్ ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు ఢిల్లీలోని 7 లోక్‌సభ స్థానాల్లోనే కాంగ్రెస్ పార్టీతో తమ పార్టీ పొత్తు పెట్టుకుందని గుర్తు చేశారు. పక్కనే ఉన్న పంజాబ్‌లో మాత్రం ఆప్, కాంగ్రెస్ పార్టీలు ప్రత్యర్థి పార్టీలుగానే బరిలో నిలిచామని ఆయన వివరించారు. దేశాన్ని రక్షించడం కోసం బీజేపీని ఓడించడం కోసమే కాంగ్రెస్, ఆప్‌లు కలిసి ఒక అభ్యర్థిని బరిలో దింపామని కేజ్రీవాల్ స్పష్టం చేశారు. అయితే పంజాబ్‌లో బీజేపీకి మనుగడ లేదన్నారు. అలాగే ఢిల్లీ మద్యం కేసు మనీ లాండరింగ్ వ్యవహారంలో తాను ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదన్నారు. అయితే తాను సీఎం పదవికి రాజీనామా చేయాలని బీజేపీ మాత్రమే కోరుకుంటుందని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఇక బీజేపీ ముచ్చటగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వస్తే మాత్రం దేశంలో ప్రముఖ రాజకీయ నేతలంతా జైళ్లలోకి వెళ్లడం ఖాయ మన్నారు. ఇంకా సోదాహరణగా చెప్పాలంటే పుతిన్ సారథ్యంలో రష్యాలో పరిస్థితి ఎలా ఉందో, దాదాపు అదే పరిస్థితి భారత్‌లో వస్తుందన్నారు. రోవైపు తన పార్టీ నేతలు సత్యంద్ర జైన్, మనీష్ సిసోడియాలు బీజేపీలో చేరితే వెంటనే బెయిల్ లభిస్తుందంటూ ఆ పార్టీ నేతల నుంచి సందేశాలు వెళ్లినట్లు తన వద్ద సమాచారం ఉందన్నారు. ఇక సీఎం కేజ్రీవాల్ వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్‌పై తీవ్ర ఆరోపణలు చేసిన ఆ పార్టీ రాజ్యసభ సభ్యురాలు మిగతా2లో..

## ప్రతిష్టాత్మకంగా...
## దశాబ్ది ఉత్సవాలు

**జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం**

లోగో రాష్ట్ర గీతం అధికారికంగా విడుదల

దశాబ్ది ఉత్సవాలపై ముమ్మర కసరత్తు

తెలంగాణ గీతం, రాజముద్రపై చర్చలు

రేవంత్ నివాసంలో భట్టి తదితరుల సమాలోచన



*హైదరాబాద్ మే 29(నిఘా న్యూస్): తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు దగ్గర పడుతున్న వేళ ఉత్సవాల నిర్వహణపై ప్రభుత్వం ఏర్పాట్లు ముమ్మరం చేసింది. అలాగే ఉత్సవాలకు ప్రత్యేక అతిథిగా సోనియాను సిఎం రేవంత్ ఆహ్వానించారు. మరోవైపు ముద్రను మార్చాలన్న నిర్ణయంతో పాటు, జజాతీయ గీతం* మిగతా2లో..

## పెన్షన్ల కోసం నిధులు విడుదల

**నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ**




*అమరావతి మే 29(నిఘా న్యూస్) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సామాజిక భద్రత పింఛన్ల కోసం నిధులు విడుదల చేసింది . రాష్ట్రంలోని 68,30,808 మందికి రూ. 1939.35 కోట్లను విడుదల చేసింది. జూన్ 1న 47,74,733 మంది బ్యాంకు ఖాతాలకు పింఛన్లు జమ అవుతాయని స్పష్టం చేసింది. మిగతా లబ్దిదారులకు జూన్ 1 నుంచి 5వ తేదీ మధ్య ఇంటింటికి పింఛన్లు పంపిణీ చేస్తారని వివరించింది. రాష్ట్రంలో పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పింఛన్ల పంపిణీ వివాదస్పదంగా మారింది. ఎన్నికల షెడ్యూల్ విడుదల నాటి నుంచి* మిగతా2లో..

## మోడీని దేవుడే పంపిస్తే...
## ఆయనకు గుడి కట్టిద్దాం

**మోడీ లాంటి ప్రధాని మనకు అవసరం లేదు**

**కోల్‌కతా ర్యాలీలో మమతా బెనర్జీ విమర్శలు**



*కోల్‌కతా మే 29(నిఘా న్యూస్): భారతదేశానికి నరేంద్ర మోదీ లాంటి ప్రధానమంత్రి అవసరం లేదని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు. తాను ఎంతోమంది ప్రధానమంత్రులతో కలిసి పని చేశానని, కానీ మోదీ లాంటి వ్యక్తిని ఎప్పుడూ చూడలేదని దుయ్యబట్టారు. దేవుళ్లు రాజకీయాలు చేయకూడదని, అల్లర్లను ప్రేరేపించకూడదని విమర్శించారు. తాను బయోలాజికల్‌గా జన్మించలేదని, ఒక లక్ష్యం కోసం ఆ దేవుడే తనని ఈ భూమి విరీదకు పంపించాడని ప్రధాని మోదీ చేసిన* మిగతా2లో..

## కోటీశ్వరుల బలోపేతమే...
## బీజేపీ లక్ష్యం

**కాషాయ పాలనలో చిన్న పరిశ్రమలు చిన్నాభిన్నం**

**ఏటా రెండు కోట్ల ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మోసం చేసిన వైనం**

**గత 45 ఏళ్లలో అత్యధిక నిరుద్యోగం ఎదుర్కొంటున్న దేశం**

**బిలియనీర్ల చేతుల్లోనే దేశ సంపద**

**కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ**



హిమాచల్ ప్రదేశ్, మే 29(నిఘా న్యూస్): ప్రధాని మోదీ తన పాలనలో ఉపాధి కల్పనను పట్టించుకోలేదని కాంగ్రె స్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ఆరోపించారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా హిమాచల్ ప్రదేశ్‌లోని కులులో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్న ఆమె ప్రసంగించారు. విపక్ష ఇండియా కూటమి అధికారంలోకి రాగానే చిన్న మిగతా2లో..

## ఓటమికి కారణాలు
## వెతుకుతున్న వైసిపి


**కౌంటింగ్ నిర్వహణపై నేతలతో టెలీకాన్ఫరెన్స్**

**ఈ నెల 31న చీఫ్ ఎలక్షన్ ఏజెంట్లతో సమావేశం**

**జూన్ ఒకటిన జోనల్ స్థాయి కౌంటింగ్ ఏజెంట్లకు శిక్షణ**

**కౌంటింగ్ రోజు పూర్తి బందోబస్తు కోసం ఈసీ, డీజీపీకి లేఖ**

**తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు**



**అమరావతి మే 29 (నిఘా న్యూస్):** విదేశ్ళ పర్యట ముగించుకుని చంద్రబాబు నాయుడు హైదరాబాద్ చేరుకున్నారు. ఆయనకు శంషాబాద్ విమానాశ్రయంలో టిడిపి శ్రేణులు స్వాగతం పలికారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల పోలింగ్ తర్వాత సైలెంట్‌గా ఉన్న టీడీపీ అధినేత, మాజీ సీఎం నారా చంద్రబాబు తొలిసారి స్పందించారు. ఫలితాలు ఎలా ఉండబోతున్నాయి మిగతా2లో..



## కేరళలోకి నైరుతి
## ఆగమనం

**నాలుగైదు రోజుల్లో తెలుగు రాష్ట్రాలకు విస్తరణ**

న్యూఢిల్లీ మే 29(నిఘా న్యూస్): ఈశాన్య రాష్ట్రాల్లో రెమాల్ తుపాను బీభత్సం సృష్టించగా ఉత్తరాది రాష్ట్రాలను మండుటెండలు వణికిస్తున్నాయి. ఇటు తెలుగు రాష్ట్రాల్లోనూ మళ్లీ ఎండలు దంచికొడుతున్నాయి. ఈ క్రమంలో భారత వాతావరణ శాఖ చల్లటి వార్త మిగతా2లో..

## కవితపై ఈడి...
## అనుబంధ ఛార్జిషీట్‌ను పరిగణించిన కోర్టు

**చార్జిషీట్ లోని నిందితులంతా**


**జూన్ 3న కోర్టుకు హాజరు కావాలి**




*న్యూఢిల్లీ మే 29(నిఘా న్యూస్): ఎక్సైజ్ పాలసీతో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో ఎదురు దెబ్బ తగిలింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన అనుబంధ ఛార్జిషీట్‌ను రౌస్ అవెన్యూ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. కవితపై దాఖలైన చార్జి షీట్‌ను రౌస్* మిగతా2లో..

## నేర సామ్రాజ్య
## నాయకుడు
## పిన్నెల్లి

02




**ఒక సీఐపై దాడి చేస్తే పది రోజుల పైగా కేసు పెట్టలేని దుస్థితి**

**పుస్తకం విడుదల చేసిన టిడిపి**

## నేటితో సాయంత్రంతో...
## చివరిదశ ఎన్నికల ప్రచారం సమాప్తం

**కన్యాకుమారి చేరుకోనున్న ప్రధాని**

**వివేకానంద రాక్‌పై ధ్యానముద్ర**



**కన్యాకుమారి మే 29 (నిఘా న్యూస్):** దేశవ్యాప్తంగా గురువారంతో ఎన్నికల ఎన్నికల ప్రచారం ముగియనుంది. ఏడోదశ ఎన్నికలు జూన్ 1న జరుగనున్నాయి. ఇందులో ప్రధాని మోడీ పోటీ చేస్తున్న వారణాసి కూడా ఉంది. ఈ క్రమంలో ప్రచారం ముగిసిన వెంటనే ప్రధాని నరేంద్ర మోడీ కన్యాకుమారిలో సేదదీర నున్నారు. మోడీ సందర్శనను పురస్కరించుకుని కన్యాకుమారిలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆయన భద్రత కోసం 2,000 మంది పోలీసులు, వివిధ భద్రతా ఏజెన్సీలతో మోహరించనున్నారు. స్వామి వివేకానంద రాక్ మెమోరియల్ వద్ద ధ్యానం చేసేందుకు ప్రధాని మోడీ మిగతా2లో..

## వైసిపి ఏజెంట్లకు సజ్జల సలహాలు

**జూన్ 9న యధావిధిగా**

**జగన్ ప్రమాణం ఉంటుందని వెల్లడి**



**అమరావతి మే 29(నిఘా న్యూస్):** ఎన్నికల కమిషన్ రూల్స్ ప్రకారం కౌంటింగ్ సమయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని కౌంటింగ్ ఏజెంట్లకు వైకాపా ప్రధాన కార్యదర్శి సజ్జల రామకష్ణా రెడ్డి సూచించారు. కౌంటింగ్ జరిగేటప్పుడు అత్యంత అప్రమత్తంగా ఉండాలి.అవతల పార్టీ వాళ్ళ ఆటలు సాగనివ్వకుండా జాగ్రత్తగా ఉండాలి అని పిలుపు నిచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో కౌంటింగ్ ఏజెంట్లకు పార్టీ ముఖ్య నేతలు దిశానిర్దేశం చేశారు. కౌంటింగ్ ఏజెంట్ల సమావేశానికి ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖచ్చితంగా మళ్ళీ అధికారంలోకి వస్తున్నాం మిగతా2లో..

## మోడీ గెలిస్తే నేతలకు... జైలు ఖాయం

(మొదటిపేజీ తరువాయి)
స్వాతి మలివాల్ ఘటనపై స్పందించేందుకు కేజ్రీవాల్ నిరాకరించారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే మాత్రం యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ రాజకీయ జీవితం ముగిసి పోతుందని కేజ్రీవాల్ పునరుద్ఘాటించారు. బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే అమిత్ షా ప్రధాని అవుతారని, అలాగే యూపీ సీఎం పోస్ట్ నుంచి యోగి ఆదిత్యనాథ్ దిగిపోతారంటూ వివిధ వేదికల వీరిద నుంచి కేజ్రీవాల్ ఆరోపణలు గుప్పించిన సంగతి తెలిసిందే.

## మోడీని దేవుడే పంపిస్తే... ఆయనకు గుడి కట్టిద్దాం



(మొదటిపేజీ తరువాయి)

వ్యాఖ్యలకు కౌంటర్‌గా ఆమె ఈ విధంగా స్పందించారు. కోల్‌కతాలో నిర్వహించిన ఓ ర్యాలీలో మమతా బెనర్జీ మాట్లాడుతూ.. 'ఒకరేమో ప్రధాని మోదీ దేవుళ్లకే దేవుడు అంటారు. ఒక నాయకుడేమో సాక్షాత్తు ఆ జగన్నాథుడే మోదీకి భక్తుడని చెప్తాడు. ఒకవేళ మోదీ దేవుడే అయితే, ఆయన రాజకీయాలు చేయకూడదు. దేవుడు అల్లర్లను ప్రేరేపించకూడదు. కావాలంటే ఆయన కోసం ఒక గుడి నిర్మించి, తరచూ పూజలు నిర్వహిద్దాం. పువ్వులు, ప్రసాదాలు సమర్పిద్దాం. ఒకవేళ ఆయన కోరుకుంటే ఢోక్లా కూడా అందజేద్దాం' అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఇంకా ఆమె మాట్లాడుతూ 'నేను అటల్ బిహారీ వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్, రాజీవ్ గాంధీ, నర్సింహారావు వంటి ప్రధానమంత్రులతో కలిసి పని చేశాను. కానీ, మోదీ లాంటి వ్యక్తిని చూడలేదు. అలాంటి ప్రధాని దేశానికి అవసరం లేదు' అని తీవ్ర స్థాయిలో మమతా బెనర్జీ విరుచుకుపడ్డారు. ఓ టీవీ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని మోదీ మాట్లాడుతూ 'నన్ను విమర్శించే వ్యక్తులున్నారు, నాపై అభిమానం కురిపించే వ్యక్తులూ ఉన్నారు. ఎవరేమనుకున్నా.. విశ్వాసం వ్యక్తం చేసే వారిని బాధపెట్టకుండా చూడటమే నా కర్తవ్యం. ఆ దేవుడు నన్ను ఓ లక్ష్యం కోసం ఎంపిక చేసుకున్నాడని నేను నమ్ముతాను. ఆ లక్ష్యం నెరవేరిన తర్వాత నా పని పూర్తవుతుంది. అందుకే నేను ఆ భగవంతునికి పూర్తిగా అంకితం చేసుకున్నాను' అని అన్నారు. ఆ దేవుడు తన వ్యూహాల్ని బహిర్గతం చేయడని, తనతో పనులు చేయిస్తున్నాడని ఆయన చెప్పారు. ఈ వ్యాఖ్యలకు కౌంటర్‌గానే మమతా బెనర్జీ పైవిధంగా సెటైర్లు వేశారు.

## కోటీశ్వరుల బలోపేతమే... బీజేపీ లక్ష్యం



(మొదటిపేజీ తరువాయి)

తరహా పరిశ్రమలను పోత్సహిస్తామని తెలిపారు. చిన్న తరహా పరిశ్రమల రంగంలో ఉద్యోగాలను కల్పిస్తామని అన్నారు. ప్రధాని మోదీ తన పాలనలో ఉపాధి కల్పనను పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. బీజేపీ విధానాలను మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బీజేపీ విధానాలకు చిన్న పరిశ్రమలు చితికిపోయేలా ఉన్నాయని తెలిపారు. కాషాయ పాలకుల విధానాలతో చిన్న పరిశ్రమలు చిన్నాభిన్నం అవుతుంటే, మరో వైపు బిలియనీర్లు సంపద పోగేసుకుంటున్నారని దుయ్యబట్టారు. చిన్న, మధ్యతరగతి వ్యాపారాలను బలోపేతం చేయాలని అన్నారు. చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహిస్తే వాటి ద్వారా చాలా మందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు. కోటీశ్వరులను బలోపేతం చేయడమమే లక్ష్యంగా బీజేపీ పనిచేస్తుందని విమర్శించారు. దేశంలోని సంపద అంతా బిలియనీర్లకు నెమ్మదిగా అందజేస్తున్నారని ఆరోపించారు.మోదీ పాలనలో ఉపాధి కల్పన పనులు నిలిచిపోయాయని విమర్శించారు. గత 45 ఏళ్లలో అత్యధిక నిరుద్యోగాన్ని దేశం ఎదుర్కొంటోంది తెలిపారు. దేశ వ్యాప్తంగా మొత్తం కోట్ల మంది యువత నిరుద్యోగులుగా ఉన్నారు. దీన్ని తొలగించాలంటే ప్రభుత్వాల తీరు మారాలి. నోట్ల రద్దు, జీఎస్టీ వల్ల పర్యాటక రంగానికి నష్టం వాటిల్లిందని ప్రియాంక గాంధీ అన్నారు.

## కవితపై ఈడి... అనుబంధ ఛార్జిషీట్‌ను పరిగణించిన కోర్టు

(మొదటిపేజీ తరువాయి)




అవెన్యూ కోర్టు పరిగణలోకి తీసుకుంది. అలాగే జూన్ 3న చార్జిషీట్‌లో పేర్కొన్న నిందితులందరూ కోర్టు ఎందటు హాజరు కావాలని సమన్లు జారీ చేసింది. దీంతో వచ్చే నెల 3న కవితను జైలు అధికారులు కోర్టులో ప్రవేశపెట్టున్నారు. కాగా ఈడీ, సీబీఐ కేర్టు ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా తన వద్ద విచారణకు తగిన సాక్ష్యాలు ఉన్నాయని ఈడీ చేసిన వాదనను పరిగణనలోకి తీసుకున్న తర్వాత ఉత్తర్వులను రిజర్వ్ చేశారు. తాజాగా ఇవాళ ఈడీ చార్జిషీట్ ను పరిగణలోకి తీసుకుంటున్నట్లు ప్రకటించారు. మరో వైపు కవిత బెయిల్ పిటిషన్లపై నిన్న ఢిల్లీ హైకోర్టులో వాదనలు పూర్తయ్యాయి. ఇరువైపుల వాదనలు విన్న హైకోర్డు జడ్జి స్వర్ణకాంత శర్మ తీర్పును రిజర్వు చేశారు. ఈ క్రమంలో రౌస్ అవెన్యూ కోర్టు మాత్రం ఈడీ దాఖలు చేసిన అనుబంధ చార్జిషీట్ ను పరిగణలోకి తీసుకుని ఇందులో నిందితులుగా ఉన్న వారందరిని విచారణకు పిలవడం హాట్ టాపిక్‌గా మారింది.

## పెన్షన్ల కోసం నిధులు విడుదల

(మొదటిపేజీ తరువాయి)
ఏపీలోని అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య పింఛన్ల పంపిణీపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేసుకున్నారు. ఎన్నికల్లో లబ్దిపొందేందుకు అధికార వైసీపీ వలంటీర్ల ద్వారా పింఛన్ల పంపిణీని అడ్డుకోవాలని టీడీపీ (÷్నఆఖ) ఫిర్యాదు చేయడంతో ఏప్రిల్ నెల పింఛన్ల పంపిణీ ఆలస్యం జరిగింది. పింఛన్‌దారులు గ్రామ పంచాయతీ కార్యాలయానికి వచ్చి పింఛన్‌ను తీసుకెళ్లే పక్రియను ప్రారంభించారు. పంచాయతీ కార్యాలయానికి రాలేని వృద్ధులు అనేక మంది ఇబ్బందులు పడ్డారు. ఒకరిద్దరు వృద్ధులు వడదెబ్బ తగిలి ప్రాణాలు కోల్పోయ్యారు. ఎన్నికలు ముగియడంతో మే నెలకు చెందిన పింఛన్ డబ్బును పంపిణీకి ఏర్పాట్లు చేసింది. పింఛన్ల పంపిణీలో ఎన్నికల నియమావళి పాటించాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. అయితే ఇంటింటికి వెళ్లి ఎవరూ పంపిణీ చేస్తారో ప్రభుత్వం స్పష్టం చేయకపోవడం గందరగోళ పరిస్థితికి దారితీస్తోంది .

# ప్రతిష్టాత్మకంగా... దశాబ్ది ఉత్సవాలు

(మొదటిపేజీ తరువాయి)
కూడా రూపుదిద్దు కుంటోంది. ఈ క్రమంలో పనులు వేగవంతం చేశారు. తెలంగాణ గీతం, రాజముద్ర ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డి కసరత్తు చేస్తున్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి నివాసానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. తెలంగాణా గీతం, తెలంగాణ లోగో ఎంపిక పై వారిద్దరూ చర్చించారు. మరోవైపు తెలంగాణ రాష్ట్ర గీతం రూపకల్పన తుది దశకు చేరుకుంది. ఈ క్రమంలో గీతం రూపకల్పనపై కవి అందెశ్రీ, సంగీత దర్శకుడు కీరవాణితో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ సమీక్ష చేపట్టారు. మరోవైపు తెలంగాణ రాజముద్రకు సంబంధించి ఒకట్రెండు రోజుల్లో అధికారికంగా స్పష్టత వచ్చే అవకాశం ఉంది. జూన్



2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా లోగో, గీతాన్ని ప్రభుత్వం అధికారికంగా విడుదల చేయనుంది. రాజముద్రకు సంబంధించి గతంలో ఉన్న రంగులే ఉండనున్నాయి. కాకపోతే గతంలో ఉన్న రాజముద్రకు సంబంధించి అందులో రాచరిక పోకడలు ఉన్నాయని తెలంగాణ అనేది ఉద్యమం, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక అంశాలను పొందుపరిచేలా రాజముద్ర ఉంటే బాగుటుందనే ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారు. అందుకు అనుగుణంగా చిహ్నాలను పొందుపరిచే అవకాశం ఉంది. కాగా రాష్ట్ర గీతాన్ని రూపొందించేందుకు అందెశ్రీకి బాధ్యతలు అప్పగించగా మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణితో కలిసి జయ జయహే తెలంగాణ పాటను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం, రఘు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రాంచంద్రు నాయక్, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే సంపత్, ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్, తదితరులు హాజరయ్యారు.

# రాజాసింగ్‌కు మళ్లీ బెదరింపు కాల్

(మొదటిపేజీ తరువాయి)
పాకిస్తాన్ నుంచి వచ్చినట్లుగా తెలుస్తోంది. ఓ ఫోన్ నెంబర్‌కు టెర్రరిస్టు ఫోటో కూడా ఉంది. రాజాసింగ్‌కు బెదిరింపులు రావడం ఇదే మొదటిసారి కాదు. ఇప్పటికే అనేక సార్లు వచ్చాయి. రాజాసింగ్‌కు ఉగ్రవాదుల నుంచి తరచూ బెదిరింపులు వస్తూంటాయి. గతంలో కూడా ఇలా బెదిరింపులు రావడంతో పోలీసులు ఆరా తీశారు. పాతబస్తీకి చెందిన ఓ యువకుడు గల్ఫ్ దేశాల్లో ఉపాది పొందుతూ అక్కడ నుంచి రాజాసింగ్ కు బెదిరింపు కాల్స్ చేశారని గుర్తించారు. రాజాసింగ్‌కు టెర్రరిస్టుల నుంచి ముప్పు ఉండటంతో గతంలో భద్రత కల్పించారు. ఎమ్మెల్యేగా ఆయనకు భద్రత ఉంటుంది. అయితే ఆయనకు ఉన్న ముప్పు కారణంగా ఇంకా ఎక్కువ భద్రత కల్పించాలని కోరుకుంటున్నారు. కానీ పోలీసులు మాత్రం పెద్దగా పట్టించుకోవం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు తనకు ఓ పాత వాహనాన్ని కేటాయించారని, అది ఎక్కడ పడితే అక్కడ ఆగి పోతుందని రాజాసింగ్ చెబుతూ ఉంటారు. ఆ వాహనం వల్ల రోడ్డుపై చతాలా సార్లు నిలిచిపోయి నడుచుకుంటూ పోవాల్సి వచ్చిందని కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో బెదిరింపు కాల్స్ వస్తున్నాయంటూ రాజాసింగ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. తనకు వచ్చిన బెదిరింపు కాల్స్ నెంబర్లను ఆయన ట్వీట్ చేశారు. బెదిరింపు కాల్స్ తనకు కొత్త కాదని.. గతంలో ఎన్నో ఫిర్యాదులు చేసినా పోలీసులు



ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. ఒక బాధ్యతగల పౌరుడిగా తనకు వస్తున్న బెదిరింపు కాల్స్ గురించి పోలీసుల దృష్టికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. తాజాగా ఏయే నెంబర్ల నుంచి తనకు ఫోన్లు వస్తున్నాయనే విషయాన్ని రాజాసింగ్ తెలిపారు. బెదిరింపు కాల్స్‌పై ఎన్ని ఫిర్యాదులు ఇచ్చినా ఫలితం లేదని రాజాసింగ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బెదిరింపు కాల్స్‌పై చర్యలు తీసుకుంటారా లేదా అనేది చూడాలన్నారు. ఈరోజు తనకు వరుసగా బెదిరింపు కాల్స్ వచ్చాయని, పాలస్తీనాకు చెందిన వ్యక్తిగా తెలుస్తోందని రాజాసింగ్ వెల్లడించారు. ధర్మం కోసం నువ్వు పనిచేస్తే చంపేస్తామని బెదిరిస్తున్నారని తెలిపారు. తన ఫ్యామిలీని కూడా చంపేస్తామని బెదిరించారన్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఇలాంటివి ఎన్నో కాల్స్ వచ్చాయన్నారు. వాటిపై ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి సీఎంగా ఉన్నారని ఆయన ప్రభుత్వం వీటిపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలన్నారు.

## నేటితో సాయంత్రం తో... చివరిదశ ఎన్నికల ప్రచారం సమాప్తం



(మొదటిపేజీ తరువాయి)
గురువారం కన్యాకుమారి రానున్నారు. 2019లో కూడా ఎన్నికల ప్రచారం ముగిసిన అనంతరం ప్రధాని మోడీ కేదార్‌నాథ్ గుహలో ధ్యానంలో కూర్చున్నారు. మే 30న లోక్‌సభ ఎన్నికల ప్రచారం పరిసమాప్తం అయిన సందర్భంగా ప్రధాని మోడీ వివేకానంద రాక్ మెమోరియల్ వద్ద ధ్యానం చేస్తారని బిజెపి నాయకులు తెలిపారు. మే 30 సాయంత్రం నుంచి జూన్ 1వ తేదీ సాయంత్రం వరకు ధ్యాన మండపం వద్ద 45 గంటల పాటు ధ్యానం చేస్తారని వారు తెలిపారు. ప్రఖ్యాత హిందూ ధర్మ ప్రచారకుడు, సాధువు స్వామి వివేకానంద ఈ ధ్యాన మండపంలోనే భారత మాత గురించి తన దార్శనికతను పొందారని ప్రజలు విశ్వసిస్తారు. మోడీ కన్యాకుమారి సందర్శనను పురస్కరించుకుని భద్రతను కట్టుదిట్టం చేశారు. రాక్ మెమోరియల్, బోట్ జెట్టీ, హెలిప్యాడ్, ప్రభుత్వ అతిథి గృహం వద్ద భద్రతా ఏర్పాట్లను తిరునల్వేలి రేంజ్ డిఐజి ప్రవేష్ కుమార్, ఎస్పి ఇ సుందరవదనం బుధవారం పర్యవేక్షించారు. ప్రధానికి చెందిన ప్రత్యేక భద్రతా బృందం కూడా ధ్యాన మండపం చేరుకుని భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేసింది. హెలికాప్టర్ ల్యాండిరగ్ పరీక్షలను కూడా జరిపింది. అంతర్జాతీయ పర్యాటక పటంలో ఉన్న కన్యాకుమారి, చుట్టుపక్కల దాదాపు 2,000 మంది పోలీసు సిబ్బందితో భద్రతా ఏర్పాట్లను చేపట్టారు.

## కేరళలోకి నైరుతి ఆగమనం



(మొదటిపేజీ తరువాయి)
చెప్పింది. మరికొద్దిగంటల్లోనే నైరుతి రుతుపవనాలు కేరళను తాకనున్నాయని వెల్లడించింది. అంచనా వేసిన సమయానికంటే ముందే నైరుతి వస్తుండటంతో ఎండలు, ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కేరళను నైరుతి తాకిన నాలుగైదు రోజుల్లోనే ఏపీ, తెలంగాణకు కూడా విస్తరిస్తాయని వాతావరణ నిపుణులు వెల్లడించారు. నైరుతి రాకతో అగ్నిగోళంలా మండుతున్న రాష్ట్రాలు చల్లబడనున్నాయి. నైరుతి రుతుపవన కాలంలో వర్షాలు దంచికొట్టనున్నాయని పేర్కొన్నారు. గతేడాది రుతుపవనాలు అంచనా వేసిన సమయానికంటే ఆలస్యంగా వచ్చాయని, ఇప్పుడు మాత్రం రుతుపవనాల వ్యాప్తికి వాతావరణం అనుకూలంగా ఉందని చెప్పారు. కాగా.. ఉపరితల ద్రోణి, అల్పపీడనం ప్రభావంతో వారంరోజులుగా అక్కడక్కడా అడపాదడపా పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. ఇప్పుడు అంచనా వేసిన సమయానికి రుతుపవనాలు తీరాన్ని తాకి వర్షాలు పడితే వ్యవసాయ పనులను కూడా ప్రారంభించవచ్చని రైతన్నలు ఎదురు చూస్తున్నారు.

## పాక్‌లో లోయలో పడిన బస్సు

### 28 మంది మృతి 22 మందికి తీవ్ర గాయాలు



**బలూచిస్థాన్ ప్రావిన్స్ మే 29(నిఘా న్యూస్):** పాకిస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బస్సు లోయలో పడిన ఘటనలో 28 మంది మతి చెందగా, మరో 22 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అందులో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. మతి చెందినవారి దేహాలు అక్కడే పడి ఉన్నాయి. బలూచిస్థాన్ ప్రావిన్స్ వద్ద భారీ లోయలో పడిపోయింది బస్సు. టుర్బాట్ నుంచి క్వెట్టాకు బస్సు వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. వేగంగా వెళ్లడమే ఈ ప్రమాదానికి కారణమని అంచనా వేస్తున్నారు అధికారులు. చనిపోయినవారిలో మహిళలు, చిన్నారులు కూడా ఉన్నారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, రెస్క్యూ టీమ్ సిబ్బంది ఘటన జరిగిన ప్రాంతానికి చేరుకున్నారు. మతదేహాలను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. గాయపడినవారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బస్సు అతి వేగంగా వెళ్తున్న సమయంలో టైరు పంక్చర్ కావడంతో ఘటన జరిగిందని ప్రయాణికులు చెబుతున్నారు. కేసు నమోదు చేసిన స్థానిక పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు.

# ఓటమికి కారణాలు వెతుకుతున్న వైసిపి

(మొదటిపేజీ తరువాయి)
అనేదానిపై ఒకే ఒక్క మాటలో చెప్పేశారు. అమెరికా నుంచి హైదరాబాద్ వచ్చిన చంద్రబాబు.. టీడీపీ ముఖ్యనేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 31న 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ నియోజకవర్గాల చీఫ్ ఎలక్షన్ ఏజెంట్లతో సమావేశం నిర్వహించ నున్నట్టు చంద్రబాబు తెలిపారు. బుధవారం అమెరికా నుంచి వచ్చీ రాగానే చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పలు కీలక అంశాలపై సూచనలు చేశారు. జూన్ 1వ తేదీన జోనల్ స్థాయిలో కౌంటింగ్ ఏజెంట్లకు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ రెండు కార్యక్రమాలకు వెంటనే ఏర్పాట్లు చేయాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. పోస్టల్ బ్యాలెట్‌ల విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్‌లపై వెంటనే వైసీపీ చేస్తున్న రాద్ధాంతం పట్ల అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఓటమికి వైసీపీ నేతలు కారణాలు వెతుకుతున్నారని చంద్రబాబు అన్నారు. ఎన్నికల కమిషన్, పోలీసుల తీరుపై అందుకే విమర్శలు చేస్తున్నారని నేతలు



చెప్పారు. కౌంటింగ్ రోజు పూర్తి బందోబస్తు ఏర్పాటు చేయాలని ఈసీకి, డీజీపీ కు లేఖ రాయాలని టీడీపీ నిర్ణయం తీసుకున్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి అబ్జర్వర్‌ను నియమించాలని టీడీపీ డిమాండ్ చేసింది. 175 నియోజకవర్గాలకు 120 మంది మాత్రమే పరిశీలకులను నియమించడం పట్ల టీడీపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. వెంటనే అన్ని నియోజకవర్గాలకు పరిశీలకులను నియమించాలని లేఖ రాయాలని చంద్రబాబు నిర్ణయించారు. రేపు సాయంత్రం అమరావతికి చంద్రబాబు బయలుదేరనున్నారు.

ఇదిలావుంటే టిడిపి అధినేత చంద్రబాబు విదేశీ పర్యటనను ముగించుకొని బుధవారం శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చారు. పలువురు టిడిపి నేతలు, కార్యకర్తలు ఆయనకు స్వాగతం పలికారు. ఎపిలో ఎన్నికల ప్రచారం, పార్టీ వ్యవహారాలతో బిజీగా గడిపిన చంద్రబాబు కొంతకాలం విశ్రాంతి కోసం ఈ నెల 19న విదేశాలకు వెళ్లారు.

# నేర సామ్రాజ్య నాయకుడు పిన్నెల్లి

### ఒక సీఐపై దాడి చేస్తే పది రోజుల పైగా కేసు పెట్టలేని దుస్థితి

### పుస్తకం విడుదల చేసిన టిడిపి



**అమరావతి మే 29(నిఘా న్యూస్):** రెండు లక్షల నుండి రెండు వేల కోట్లకు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఎలా ఎదిగాడో జగన్ రెడ్డి నేర సామ్రాజ్యంలో ఇదొక కేస్ స్టడీ అని టీడీపీ నేతలు ప్రకటించారు. పిన్నెల్లి నేర సామ్రాజ్యంపై టీడీపీ పుస్తకం విడుదల చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరినీ నామినేషన్లు వేయకుండా అరాచకం సృష్టించిన పిన్నెల్లిని ఆదర్శంగా తీసుకోమని జగన్ మిగతా ఎమ్మెల్యేలకు చెప్పాడని, ఈవీఎంలు ధ్వంసం చేసినందుకు చర్యలు తీసుకోకుండా వీడియో ఎలా వచ్చిందని సజ్జల ప్రశ్నించడం వారి అరాచకాన్ని ఏ స్థాయిలో ప్రోత్సహిస్తున్నారో అర్థమవుతుందన్నారు. పిన్నెల్లి చేసిన 79 అరాచకాల్లో 51 పైగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీలపై చేసినవేనని టీడీపీ నేతలు తెలిపారు. పోలింగ్ మొదలవగానే ఏజెంట్లపై దాడులు చేశారు గొడ్డలి దెబ్బతిని మరి పోలింగ్ ఏజెంట్ గా కూర్చున్న పలనాటి మహిళ ధైర్యాన్ని.. ఈవీఎం ధ్వంసాన్ని అడ్డుకున్న శంకర్రావు తెగువను దేశం మొత్తం చూసిందన్నారు. కారంపూడి, మాచర్లలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాలను తగలబెట్టారని, ఒక సీఐపై దాడి చేస్తే పది రోజుల పైగా కేసు పెట్టలేని దుస్థితి కి వ్యవస్థలను నాశనం చేశారన్నారు. ప్రజలు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పారు అందుకే ఈవియం ల ధ్వంసానికి పాల్పడ్డాడని మండిపడ్డారు. చేసిన తప్పులకు,

అరాచకాలకు రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

మాచర్లలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో దేవాలయాల్లో విగ్రహాలు దొంగతనం చేసిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ఎమ్మెల్యే సీటు ఇచ్చారని బుద్దా వెంకన్న ఆరోపించారు. ఆనాడు గెలిచినప్పటి నుంచి పిన్నెల్లి, అతని సోదరుడి అరాచకాలకు అడ్డే లేకుండా పోయిందన్నారు. నియోజకవర్గంలో పిన్నెల్లి పైశాచికత్వానికి అంతులేకుండా పోయిందన్నారు. పిన్నెల్లి సంపాదించుకోవడానికి వారికి వారే ఒక సపరేటు చట్టాన్ని రూపొందించుకున్నారని మండిపడ్డారు. 1996 నుంచి ఉమ్మడి ఏపీలో ఫ్యాక్షనిజం లేకుండా చేసిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. ఈవీఎంలలో టీడీపీకి 18 ఓట్లు పోల్కైతే వైసీపీకి 7 మాత్రమే వస్తున్నాయని దీనిని బట్టే పిన్నెల్లిపై ప్రజలకు ఉన్న వ్యతిరేకత తెలుస్తోందన్నారు. 4 ఓట్లల్లో 1 ఓటు పిన్నెల్లికి, 3 ఓట్లు బ్రహ్మారెడ్డికి పడ్డాయని జోస్యం చెప్పారు. అందుకే పిన్నెల్లి అరాచకానికి తెరలేపారని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో మార్చి 11న మాచర్లలో జరిగిన హింసలో తాను గాయపడ్డానని, ఇక్కడ లా అండ్ ఆర్డర్ అదుపులో ఉండదని హైకోర్టు అడ్వొకేట్ కిషోర్ అన్నారు. ఇక్కడ కొందరు పోలీసులు యూనిఫామ్ కూడా వేసుకోరని ఆరోపించారు. పిన్నెల్లి పైశాచికత్వంతో విర్రవీగాడని... అందుకే అతని నేరానికి సంబంధించిన అన్ని వివరాలతో పుస్తకాన్ని విడుదల చేశామని పిల్లి మాణిక్యరావు తెలిపారు. వందల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్నాడని ఆరోపించారు. పిన్నెల్లి రోడ్డు వీరిదికి వస్తే బందిపోటు దొంగలను కొట్టినట్లుగా కొడతారని హెచ్చరించారు.రానున్న రోజుల్లో పిన్నెల్లి తగిన మూల్యం చెల్లించుకుంటాడని హెచ్చరించారు. పిన్నెల్లిపై ఉన్న కేసులన్నింటినీ కోర్టులో నిరూపించి తగిన శిక్షపడేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## వైసిపి ఏజెంట్లకు సజ్జల సలహాలు

(మొదటిపేజీ తరువాయి)
జూన్ 9వ తేదీన ప్రమాణస్వీకారం ఉంటుంది అందులో ఎలాంటి అనుమానం లేదు అని సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. అలాగే, ఫలితాల ముందు తాత్కాలిక ఆనందాలకు తాము వెళ్లడం లేదని సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. ఇక, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు తమకే పడ్డాయని.. టీడీపీ నేతలు ప్రచారం చేసుకుంటున్నారంటూ మండిపడ్డారు. వారంరోజుల తర్వాత రాష్ట్రానికి టీడీపీ పీడ విరగడ వుతుందని పేర్కొన్నారు. అయితే, బీజేపీతో చంద్రబాబు పొత్తు తర్వాత ఆయనకు అనుకూలంగా ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తుందని ఆరోపణలు గుప్పించారు. ఈసీ చంద్రబాబు వైరస్‌తో ఇన్ఫెక్ట్ అయిందంటూ సజ్జల మండిపడ్డారు. ఏపీలో ఎన్నికల కమిషన్ రూల్స్ ప్రకారం కౌంటింగ్ సమయంలో వైఎస్సార్‌సీపీ పోలింగ్ ఏజెంట్లు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ప్రత్యర్థి పార్టీ ఏజెంట్లతో అప్రమత్తంగా వ్యవహరించాలి. అవతలి పార్టీల ఆటలు సాగనివ్వద్దు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే కచ్చితంగా మళ్లీ అధికారంలోకి వస్తుంది. జూన్ తొమ్మిదో తేదీన ప్రమాణ స్వీకారం ఉంటుంది. అందులో ఎలాంటి అనుమానం లేదు అని వ్యాఖ్యలు చేశారు.

# షాద్ నగర్ లో అన్ని హంగులతో స్టేడియం నిర్మాణం

### జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం
### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**షాద్ నగర్, మే 29 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ 2024 ను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులతో పాటు ఆయా జట్ల సభ్యులకు శుభాభినందనలు తెలిపారు. స్టేడియంలో మొదట బ్యాటింగ్ చేసి టోర్నమెంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడాకారుల సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడారు. వేసవి సెలవుల సందర్భంగా విద్యార్థులకు, యువకులకు ఉపయోగపడే క్రీడలను ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ప్రభుత్వం క్రీడలకు ఎక్కువ ప్రాధాన్యత కల్పిస్తుందని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం అంతర్జాతీయ క్రీడా పోటీలకు వేదిక కానుందని సూచనప్రాయంగా తెలిపారు. 2036లో అంతర్జాతీయ క్రీడా పోటీలు జరగబోతున్నాయని దీనికి సంబంధించి హైదరాబాద్ లో ఇప్పటినుండే పెద్ద ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ సహకారంతో ఎన్నో నియోజకవర్గాల్లో ఇండోర్, ఇతర సదుపాయాలతో నూతన స్టేడియాలు సైతం అత్యాధునికంగా నిర్మించబోతున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే షాద్ నగర్ నియోజకవర్గం కేంద్రంలో ఉన్న ఇండోర్ స్టేడియం అత్యాదునికంగా నిర్మించేందుకు సుమారు రెండున్నర కోట్ల వరకు ఖర్చు చేసే అవకాశాలు ఉన్నాయని ఈ పనులకు సంబంధించి స్పోర్ట్స్ అథారిటీ వారు అధికారులు పరిశీలన జరుపుతున్నారని వీటికి సంబంధించిన ప్రణాళిక చర్యలు సిద్ధం చేస్తున్నారని తెలిపారు. అదే విధంగా నియోజకవర్గంలోని కొందుర్గు మండలంలో స్టేడియం నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి స్పోర్ట్స్ అథారిటీకి సంబంధించి ఇక్కడ క్రీడాభివృద్ధి కోసం పాటుపడుతున్నారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ టోర్నమెంట్ కు సంబంధించి మొదటి బహుమతి 50 వేల రూపాయలను కాంగ్రెస్ యువ నాయకుడు గోటిక గోపాల్ రెడ్డి ప్రకటించారు. అదేవిధంగా రెండవ బహుమతి 25 వేల రూపాయలను అనిల్ రెడ్డి ప్రకటించారు. ఇంకా ఈ క్రికెట్ పోటీలను సమర్పించిన వారిలో హరికుమార్, మహమ్మద్ ఎజాజ్, మహ్మద్ రవూఫ్, మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి సహకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, చెంది తిరుపతి రెడ్డి,శ్రీను నాయక్ యువ నాయకులు ముబారక్ ఖాన్, మురళీమోహన్ అప్పి, దిలీప్ గోపాల్ రెడ్డి, రాజు నాయక్, లింగారెడ్డి గూడా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన సిల్వర్ క్రిస్ట్ కమిటీ సభ్యులు



**ఏ ఎస్ రావు నగర్, మార్చి 29 (నిఘా న్యూస్):** కాప్రా డివిజన్ సిల్వర్ క్రిస్ట్ అసోసియేషన్ కొత్త కమిటీ సభ్యులు బుధవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని ఏ ఎస్ రావు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.వారికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సిల్వర్ క్రిస్ట్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, సిల్వర్ క్రిస్ట్ అసోసియేషన్ కాలనీ ప్రెసిడెంట్ రజిత, కిరణ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఈగ సంతోష్ ను పరామర్శించిన ఎమ్మెల్యే



**ఉప్పల్, మే 29 (నిఘా న్యూస్):** అల్లరి మూకల చేతిలో గాయపడి ఉప్పల్ టిఎక్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న తెలంగాణ జాగృతి జిల్లా మాజీ అధ్యక్షుడు ఈగ సంతోష్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేబండారి లక్ష్మారెడ్డి సంతోష్‌కు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. అలాగే దాడి చేసిన వారి మీద వెంటనే చర్యలు తీసుకోవాలని పోలీసు ను ఆదేశించారు. ఉప్పల్ బాగాయత్ లో అల్లరిముకల ఆగడాలను అరికట్టాలని పోలీసులకు సూచించారు.

## కౌంటింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**నారాయణపేట, మే 29 (నిఘా న్యూస్):** మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ హర్ష ఆదేశించారు. మహబూబ్ నగర్ పాలమూర్ యూనివర్సిటీలోఅసెంబ్లీ సెగ్మెంట్ లైన నారాయణపేట, మక్తల్ నియోజకవర్గలకు సంబంధించిన కౌంటింగ్ ఏర్పాట్లను బుధవారం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కౌంటింగ్ కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పరిశీలించారు.పలు సూచనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ మధు మోహన్, తహసీల్దార్ సింధూజ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీల్లో రాణించాలి

### జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతి రావు



**కర్నూలు, మే 29 (నిఘా న్యూస్):** రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీల్లో జిల్లా క్రీడాకారులు పతకాలు సాధించాలని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి భూపతిరావు కోరారు. బుధవారం జిల్లా ఔట్ డోర్ స్టేడియంలో నిర్వహించిన క్రీడాకారుల క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విశాఖపట్నం జిల్లాలోని భీమిలి లో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలు ఈనెల 31 వ తేది నుండి జూన్ ఒకటవ తేదీ వరకు జరిగే పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ప్రతిభ తో రాణించి పథకాలతో తిరిగి రావాలని ఆయన కోరారు. అనంతరం రాష్ట్ర రగ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు మాట్లాడుతూ జాతీయ స్థాయి పోటీలు జూన్ 19, 20 తేదీల్లో మహారాష్ట్రలోని భేల్వాడి స్టేడియంలో జరుగుతాయని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రగ్బీ అసోసియేషన్ కోశాధికారి కొండేపోగు చిన్న సుంకన్న, వ్యాయామ ఉపాధ్యాయులు మహబూబ్ సుభాని ఫిజియోథెరపీ సమైక్య తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో మున్నూరు కాపుల బోనాలు



**వేములవాడ, మే 29 (నిఘా న్యూస్):** వేములవాడ పట్టణ పరిధిలోని కొనాయపల్లిలో లక్కమారు మున్నూరు కాపు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పోచమ్మ బోనాల మహోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి దయతో సకాలంలో వర్షాలు పడి రైతులు,ప్రజలు పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నానని అన్నారు.

# ఇంటర్ పరీక్ష పేపర్లు దిద్దడంలో నిర్లక్ష్యం

- అధ్యాపకులపై చర్యలకు డిమాండ్
- బహుజన విద్యార్థి జిల్లా అధ్యక్షుడు కే.రామకృష్ణ



**వనపర్తి, మే 29 (నిఘా న్యూస్):** అధ్యాపకులపై చర్యలు తీసుకొని నష్టపోయిన విద్యార్థులకు ఇంటర్ బోర్డు న్యాయం చేయాలని బహుజన విద్యార్థి సమైక్య నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు కే.రామకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఇంటర్ బోర్డు అధికారుల నిర్లక్ష్యం, ఇంటర్ బోర్డు ప్రశ్న పత్రాల వాల్యుయేషన్ చేసిన వారు అలసత్వం వహించి తప్పులుగా ప్రశ్నాపత్రం దిద్దడం వల్ల వేలాది మంది విద్యార్థులకు నష్టం వాటిల్లిందని అన్నారు. మెరిట్ స్టూడెంట్ విద్యార్థికి మొదటి సంవత్సరంలో వచ్చిన మార్కులు ద్వితీయ సంవత్సరంలో చూసుకున్నట్లయితే చాలా విచిత్రంగా ఉందని అన్నారు. ఇది చాలా బాధాకరమైన విషయం అన్నారు. పేపర్లు దిద్దడంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహించారని అన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 100కు 98, 99 మార్కులు తెచ్చుకున్న విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో వచ్చిన మార్పులను చూసి హతశులు అవుతున్నారని అన్నారు. సరిగ్గా జవాబు పత్రాలు పరిశీలించకుండానే తమకు ఎంతోస్తే అన్నిమార్కులు వేయడం, మొత్తం మార్కుల కూడికలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం విద్యార్థులకు శాపంగా మారిందన్నారు. కాబట్టి ఇప్పటి నుంచి ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా ఇంటర్ బోర్డు చర్యలు తీసుకోవాలని అన్నారు.

# ఇంటర్ రెమ్యూనరేషన్ వెంటనే చెల్లించాలి

### సీఎం రేవంత్ రెడ్డికి టీజీజేఎల్ఎ వినతి



**వనపర్తి, మే 29 (నిఘా న్యూస్):** ఇంటర్ వార్షిక పరీక్షల విధుల్లో పాల్గొన్న వారికి రెమ్యూనరేషన్ ను వెంటనే చెల్లించాలని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ల సంఘం (టీజీజేఎల-475) వనపర్తి జిల్లా అధ్యక్షులు సి.కృష్ణయ్య, కార్యదర్శి వెంకట్ రెడ్డి లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆన్లైన్ ద్వారా వినతిపత్రం పంపించినట్లు వారు తెలిపారు. 2024 ఫిబ్రవరి ప్రాక్టికల్స్, థియరి, మార్చిలో ఇంటర్ వార్షిక పరీక్షలు జరిగాయని, కానీ ఇంత వరకు పరీక్ష విధుల్లో పాల్గొన్న ప్రభుత్వ అధ్యాపకులు, ప్రయివేటు అధ్యాపకులు, ఇన్విజిలేటర్స్ గా పనిచేసిన ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయా కళాశాలలో పని చేస్తున్న వారు, స్వీపర్లు, వాటర్ బాయ్స్, అటెండర్లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రెండేండ్ల క్రితం వార్షిక పరీక్షల విధులు నిర్వహించిన వారికి వెంటనే చివరి రోజు రెమ్యూనరేషన్ చెల్లించేవారని గుర్తు చేశారు. రెండేండ్ల నుంచి రెమ్యూనరేషన్ ఇవ్వడం ఆన్ లైన్ విధానాన్ని ప్రవేశపెట్టి ఐదారు నెలల వరకు రెమ్యూనరేషన్ ను పరీక్ష విధులు నిర్వహించిన వారికి చెల్లించడం లేదని వివరించారు. పరీక్షలైన వెంటనే పాత విధానం వల్లే చెల్లించాలని కోరారు. ఈ సమస్యను పరిష్కరించాలని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి, ఇంటర్ బోర్డు కార్యదర్శిని పలుమార్లు కలిసి వినతిపత్రాలు సంఘం తరపున సమర్పించామని తెలిపారు. ఇంత వరకు పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. ఈనెల మే 24 నుంచి ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. జూన్ ఒకటో తేదీ నుంచి మూల్యాంకనం ప్రారంభమవుతుందని తెలిపారు. కానీ సకాలంలో రెమ్యూనరేషన్ ను చెల్లించడంలో ఇంటర్ బోర్డు శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని రెమ్యూనరేషన్ ను వెంటనే ఈనెల 31 వ వరకు ఇంటర్మీడియట్ అధికారులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# యోగా సాధనతో ఏకాగ్రత జ్ఞాపకశక్తి

### మేయర్ చిగిరింత పారిజాత రెడ్డి



**బాలాపూర్, మే 29 (నిఘా న్యూస్):** విద్యార్థులు యోగా సాధనతో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెంచుకోవచ్చని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత అన్నారు. బడంగ్పేట్, కర్మన్ ఘాట్ లలో ఉన్న లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ లో గురు నిలయం ఆధ్వర్యంలో జూన్ ఒకటి నుండి 10వ తారీఖు వరకు నిర్వహించనున్న యోగా శిక్షణ బ్రోచర్ ను తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగా ద్వారా మానసిక ప్రశాంతత తో పాటు శరీరం ధృడంగా తయారవుతుందని అన్నారు. ఈ సందర్భంగా పది సంవత్సరాల క్రితం తాను నేర్చుకున్న యోగా సాధనతో ప్రయోజనం పొందినట్లుగా తెలిపారు. ఈ వేసవి సెలవుల్లో చిన్నారులు శిక్షణా శిబిరంలో పాల్గొనడం ద్వారా వారిలో మానసిక వికాసం జరుగుతుందని అన్నారు. వేసవి సెలవులను దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల్లో ఏకాగ్రత జ్ఞాపకశక్తి పెరగడానికి సంపూర్ణ ఆరోగ్యం సిద్ధించడానికి విద్యార్థుల్లో ఉన్నటువంటి మొబైల్ టీవీ కంప్యూటర్ అడిక్షన్ నుంచి విద్యార్థులను కాపాడటానికి బాలల వ్యక్తిత్వ వికాసం ఏర్పడుతుందని అన్నారు. యోగా గురువు ఇస్మాయిల్ మాట్లాడుతూ ధ్యానము ప్రాణాయామాలు, సూర్య నమస్కారాలు విద్యార్థులకు నేర్పించడం జరుగుతున్నదని తెలిపారు. ఈ శిక్షణలో చేరాలనుకునే వారు 9603256572 నంబరుపై సంప్రదించమని కోరారు. ఈ కార్యక్రమంలో బోతపులి భాగ్యరాజు, దుగ్యాల నరేంద్రరావు, గట్టు బాలకృష్ణ, గిరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ భగాయత్ సమస్యల పరిష్కారానికి కృషి



**ఉప్పల్, మే 29 (నిఘా న్యూస్):** ఉప్పల్ భగాయత్ లో పర్యటించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలు తెలియజేసి వినతి పత్రం అందజేశారు. జిహెచ్ఎంసి, హెచ్ఎండిఏ లేఔట్ లో ప్రాపర్టీ టాక్స్ వసూలు చేస్తూ కనీసం రోడ్లు, పరిసర ప్రాంతాలు శుభ్రపరిచే పరిస్థితి లేదు లేఅవుట్ మొత్తం చెత్తతో నిండిపోయిందని, లేఔట్ లో అస్తవ్యస్తమైన డ్రైనేజీ వ్యవస్థ డ్రైనేజ్ అవుట్ లెట్ కనెక్షన్ లేకపోవడంతో ఎక్కడకక్కడ మ్యాన్ హోల్స్ పొంగిపొర్లుతున్నాయి. అదేవిధంగా లేఔట్ లో ఏ రోడ్ లో చూసిన స్ట్రీట్ లైట్స్ వెలిగే పరిస్థితి లేదు. రాత్రిపూట ఇళ్లల్లో దొంగలు పడటం అదేవిధంగా రోడ్లపై అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్న పట్టించుకోని పరిస్థితి నెలకొందని, వర్షాలు పడుతున్నప్పుడు స్ట్రామ్ వాటర్ 80 ఫీట్ల రోడ్లపై పొంగి పొర్లుతున్న జిహెచ్ఎంసి కానీ, వాటర్ వర్క్స్ కానీ సమస్యను పరిష్కరించే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వీటితోపాటు ఇల్లు నిర్మించుకున్న భగాయత్ వాసులు కొత్తగా హౌస్ నెంబర్ కోసం దరఖాస్తు చేసుకుంటే వారికి భగాయత్ పేరుతో కాకుండా చుట్టుపక్కల ఉండే కాలనీలా పేర్లతో అడ్రస్ లు ఇవ్వడం జరుగుతుందని, హెచ్ఎండిఏ వారు 433 ఎకరాలలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లేఅవుట్ కి భగయత్ పేరు కాకుండా చుట్టుపక్కల కాలనీల పేర్లు రావడం ఏంటని ప్రశ్నించారు. ఈ సమస్యలన్నిటిని హెచ్ఎండిఏ దృష్టికి తీసుకువెళ్తే వారు మా దగ్గర సంబంధిత సిబ్బంది లేరని జిహెచ్ఎంసి దగ్గరికి వెళ్ళమంటున్నారని ఎమ్మెల్యేకు వివరించారు. జిహెచ్ఎంసి వారి దృష్టికి తీసుకువెళ్తే వారు మాకు సంబంధం లేదు హెచ్ఎండిఏ వారు మాకు ఇంకా ఫైల్ అందజేయలేదని చెప్తు కాలయాపన చేస్తున్నారు. కానీ జిహెచ్ఎంసి టాక్స్ వసూలు చేసే దానిపై పెట్టిన శ్రద్ధ సమస్యలు తీర్చే ప్రయత్నంలో పెట్టడం లేదని భగయత్ వాసులు వాపోతున్నారు.అటు హెచ్ఎండిఏ వారు ఇటు జిహెచ్ఎంసి వారికి మధ్యలో భగయత్ వాసులు అనేక తీరని సమస్యలతో నలిగిపోతున్నారని వాపోయారు. సమస్యలపై ఎమ్మెల్యే స్పందిస్తూ వీలైనంత త్వరలో సంబంధిత అధికారులతో చర్చించి సమస్యలన్నిటినీ పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ భగయత్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్ రెడ్డి, కమిటీ సభ్యులు గోనె అర్జున్ రెడ్డి, ఒక్కంటి శ్రీనివాసరావు, బంగ్లా శ్రీనివాస్ రెడ్డి, పిల్లి నాగరాజు, నవీన్, సురేందర్ రెడ్డి, చింతల నరసింహారెడ్డి, శోభ, రవళి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే



**పత్తర్ గట్టి, మే 29 (నిఘా న్యూస్):** పత్తర్ గట్టి డివిజన్ పరిధిలో యాఖత్ పుర ఎమ్మెల్యే జఫ్ఫార్ హుస్సేన్ మిరాజ్ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆమెన్ నగర్ లో కొనసాగుతున్న రోడ్డు పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలని, గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పనులు కొనసాగుతున్న నేపథ్యంలో స్థానికులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సయ్యద్ సోహైల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విత్తనాల కోసం రైతుల పడిగాపులు

### తూప్రాన్ జాతీయ రహదారిపై రైతుల ధర్నా




**తూప్రాన్, మే 28 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని రెడ్డి ఫెర్టిలైజర్ షాపు వద్ద మండలంలోని పరిసరాల రైతులు జిలుగు విత్తనాల కోసం పడిగాపులు కాస్తున్నారు. ఉదయం 6 గంటల నుండి క్యూ లైన్ లో నిలబడ్డారు. నిలబడే వీలు లేక చెప్పులను క్యూలో పెట్టి ప్రక్కన నీడకు కూర్చున్నారు. ఆరుగాలంలో సరైన సమయంలో విత్తనాలు పంపిణీ లేకపోతే రైతులు వ్యవసాయం ఏ విధంగా చేసుకుంటారని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అన్ని విధాలుగా నష్ట పోతున్నారని ఈ ప్రభుత్వంలో రైతులను నష్టపోతున్నారని రైతుబంధు లేక ఇబ్బంది పడుతున్నారని రైతుబంధుకు పరిమితిని జిలుగు విత్తనాలకు పరిమితిని ఉంచి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు తమ గోడును వెలిబుచ్చారు. ఇతర మండలాలలో రైతులకు జిలుగు విత్తనాలు విరివిగా దొరుకుతుంటే తూప్రాన్ మండలంలో మాత్రం అదోగతి పాలవుతున్నామని వాపోయారు. ఇందులో కొందరికి విత్తనాలు దొరకడం ఇంకొందరికి దొరకక పోవడం సరైన కాదని అందరికీ సమన్యాయం ఉండాలని రైతులు ఆగ్రహంతో రోడ్డుపై ధర్నా నిర్వహించారు.

## దేశంలో ప్రతిష్టాత్మకంగా రేంజ్ రోవర్ తయారి



**హైదరాబాద్, మే 29 (నిఘా న్యూస్):** భారత్ లో 'రేంజ్ రోవర్ హౌస్'ను ఏర్పాటు చేసి రాబోయే రోజుల్లో లగ్జరీ కార్లను పూణేలోని జెఎల్ఆర్ ఫెసిలిటీలో తయారు చేయబోతున్నట్లు జేఎల్ఆర్ ఇండియా ఎండీ రాజన్ అంబ బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుటూ పూనేలోని అలీబాగ్ పట్టణంలో రేంజ్ రోవర్ హౌస్ ని ఏర్పాటు చేశామన్నారు. భారత దేశంలో ఉత్పత్తి చేయబడే రేంజ్ రోవర్ వాహనాలతో పాటు ప్రత్యేకంగా భారతీయ మార్కెట్ కోసం రూపొందించిన కార్లను ఇక్కడ ప్రదర్శిస్తారని తెలిపారు. 'మేడ్ ఇన్ ఇండియా' లగ్జరీ వాహనాన్ని సొంతం చేసుకున్నందుకు భారతీయులకు గర్వకారణంగా నిలుస్తుందన్నారు.



విదేశీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ కు తిరిగివచ్చిన మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కె. లక్ష్మారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన కాంగ్రెస్ నాయకులు గుడ్ల శ్రీనివాస్ మహరాజ్, పుట్టగాళ్ల జగన్ కర్రె రమేష్, కర్రె సురేష్, కర్రె ఉమాకాంత్ పుట్టగాళ్ల మల్లేష్, తదితరులు.

-బాలాపూర్, మే 29 (నిఘా న్యూస్):

## సేవా రత్న అవార్డుకు ఎంపికైన డా.అనూహ్య రెడ్డి

### జూన్ 22న లండన్ హౌస్ ఆఫ్ లార్డ్స్ లో అరుదైన పురస్కారం



**హైదరాబాద్, మే 29 (నిఘా న్యూస్):** యూకే పార్లమెంట్ వారు అందజేసే అరుదైన పురస్కారం 'సేవా రత్న అవార్డు-2024'కు కోవిద సహృదయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, కళా బంధు, ప్రముఖ సంఘ సేవకురాలు డాక్టర్ జి.అనూహ్య రెడ్డి ఎంపికయ్యారు. ఫౌండేషన్ ద్వారా పేదలకు నిజాయితీగా అందించిన సేవలను గుర్తించి హైదరాబాద్ నగరానికి చెందిన కళాబంధు అనూహ్య రెడ్డిని అరుదైన పురస్కారానికి ఎంపిక చేశారు. జూన్ 22వ తేదీన లండన్ పార్లమెంట్ వేదికగా హౌస్ ఆఫ్ లార్డ్స్ లో ఈ అరుదైన పురస్కారాన్ని ఆమె అందుకోనున్నారు. 2014 నుంచి కోవిద సహృదయ ఫౌండేషన్ ద్వారా బడుగు, బలహీన వర్గాల ప్రజలకు నిస్వార్థంగా ఆమె పేదలకు అందించిన సేవలను సోషల్ మీడియా ద్వారా, వివిధ ఎన్జీవోల ద్వారా, టెలిఫోనిక్ సర్వేల ఆధారంగా గుర్తించిన లండన్ పార్లమెంట్ వారు అనూహ్య రెడ్డిని ఈ అత్యున్నత పురస్కారంతో సత్కరించ నున్నారు.

## జ్యోతిని పరామర్శించిన మహిళా మోర్చా నేతలు



**హబ్సిగూడ, మే 29 (నిఘా న్యూస్):** పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో జరిగిన ప్రమాదంలో చెయ్యి విరిగిన వెంకట్ రెడ్డి నగర్ కు చెందిన మహిళా మోర్చా నాయకురాలు జ్యోతిని బుధవారం హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన, బిజెపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి ఆమె నివాసానికి వెళ్లి పరామర్శించారు. పార్లమెంట్ ఎలక్షన్ లో ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో అనుకోకుండా మహిళా మోర్చా సభ్యురాలు జ్యోతి కి యాక్సిడెంట్ జరిగి చెయ్యి విరిగింది. ఆ సమయంలో స్థానిక కార్పొరేటర్ చేతన హాస్పిటల్ కి తీసుకెళ్లి సర్జరీ చేయించడం జరిగింది. బుధవారం కార్పొరేటర్ చేతన రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి జ్యోతి ఇంటికి వెళ్లి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా అసెంబ్లీ కన్వీనర్ అనిత రెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పద్మ, బిజెపి హబ్సిగూడ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు రాగి లతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ చూడొద్దన్నందుకు బాలిక ఆత్మహత్య



**విశాఖపట్నం, మే 29 (నిఘా న్యూస్):** విశాఖ పట్టణంలోని వాంబే కాలనీలో 15 ఏళ్ల మైనర్ బాలిక సోనాలిక ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆ బాలిక నిత్యం ఫోన్ చూస్తూ ఫోన్లో లీనమై ఉండడంతో తల్లి ఫోన్ చూడొద్దని మందలించడంతో మనస్థాపానికి గురై ఉరి వేసుకునే ఆత్మహత్యకు పాల్పడింది. చికిత్స నిమిత్తం గాయత్రి ఆసుపత్రికి తరలించగా సిపిఆర్ చేసినా ఫలితం లేకపోగా మరణించినట్టు వైద్యులు ధ్రువీకరించారు.

## పాఠశాలల్లో మౌలిక వసతులు సిద్ధం చేయండి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్



**వనపర్తి, మే 29 (నిఘా న్యూస్):** పాఠశాలలు పునఃప్రారంభం అయ్యేనాటికి పాఠశాలల్లో మౌలిక వసతులు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం పానగల్ మండలం దావాజీపల్లి, దొండాయి పల్లి, రాయినిపల్లి గ్రామాల్లో ఆయన సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా చేపట్టిన మరమ్మతు పనులు, మౌలిక సదుపాయాలు వేగవంతంగా పూర్తి చేయడమే కాకుండ నాణ్యతతో కూడిన పనులు జరగాలని ఆదేశించారు. తాగునీటి వసతి, వంట గది, మరుగుదొడ్లతో సహా చిన్న చిన్న మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని సూచించారు. దావాజీ పల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ రికార్డులను పరిశీలించారు. గుడ్లు, పాలు తదితర సామాగ్రి నిల్వలను పరిశీలించారు. జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిబాయి, ఎంపీడిఓ కోటేశ్వర్, ఎంపీఓ రఘురామ్, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, పంచాయతి కార్యదర్శి శ్రీకాంత్, ఏపీఓ కురుమయ్య, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఒకే వర్గానికి చెందిన.. నాయకుల వర్ధంతులు జయంతులు చేయడం విడ్డూరం

### అఖిలపక్ష వేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్



**వనపర్తి, మే 29 (నిఘా న్యూస్):** ఒకే వర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రుల జయంతులు,వర్ధంతులు చేయడం విడ్డూరమని, మరి మాజీ ఎమ్మెల్యేలు అయ్యప్ప, బాలకృష్ణయ్య, జయరాములు వర్ధంతులు, జయంతులు ఎందుకు చేయడం లేదని అఖిలపక్ష ఐక్యవేదిక వనపర్తి జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ ప్రశ్నించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే జయరాములు వర్ధంతి రోజు వర్ధంతి, బీసీ సదస్సు కోసం అఖిలపక్ష ఐక్యవేదిక స్వయాన నాయకులకు ఆహ్వానం పంపినా కార్యక్రమానికి ఎందుకు రాలేదని, ఆయన బీసీ అని చులకనగా చూస్తున్నారని అన్నారు. బీసీ సదస్సు విజయవంతం కావడంతో జీర్ణించుకోలేకపోతున్న ఇద్దరు మాజీ నాయకులు సురవరం ప్రతాపరెడ్డికి నివాళులు అర్పించిన తర్వాత ఒకరు మాజీ ఎమ్మెల్యే జయరాములు వర్ధంతి చేసుకోవడం అనవసరమని, ఒక వర్గానికి కొమ్ముకాస్తున్నట్లు ఉందని అనడం చాలా విడ్డూరమని, ఇంకొకరు తమ అధ్యక్షుడు నివాళి అర్పించారని తెలిసి ఎందుకు వెళ్లావు, ఎవరు వేయమన్నారు. దండలు అని అనడం బాధాకరమన్నారు. అఖిలపక్ష ఐక్యవేదిక తరపున అందరి జయంతులు, వర్ధంతులు చేస్తామని,మేము వనపర్తి ఎమ్మెల్యేలను అందరిని గుర్తిస్తామని, మాకు వర్గాలు, బేధాలు లేవని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యేలను కనీసం గుర్తుంచుకోలేని మీరు చరిత్రహీనులవుతారని ఆయన మండిపడ్డారు. సురవరం ప్రతాపరెడ్డి విగ్రహం మాత్రమే పెట్టి ఆయనకు ఒక్కరికి మాత్రమే దండలు వేయడం ఏమిటని, ఆయనతో పాటు మిగతా ఎమ్మెల్యేల విగ్రహాలు పెట్టి వారికి కూడా నివాళులు అర్పించడం మీ బాధ్యత కాదా అని ప్రశ్నించారు. మీరు గుర్తించని ఎమ్మెల్యేల బాధ్యత మేము తీసుకుని వారి విగ్రహాలు పెట్టాలని, వారికి నివాళు లర్పించాలని కోరితే అది తప్పా అన్నారు. నీతి, నిజాయితీపరులైన అయ్యప్ప, జయ రాములు, డాక్టర్ బాలకృష్ణయ్య లు వనపర్తికి ఎంతో సేవ చేశారని, వారి విగ్రహాలు పెట్టాలని గత నాలుగు సంవత్సరాలుగా మేము పోరాడుతుంటే పార్టీలు అంటగట్టి వారిని అవమానించారని చెప్పారు.డాక్టర్ బాలకృష్ణయ్య విగ్రహం ఒక్కరిదే పెట్టి మిగతా వారి విగ్రహాలు పెట్టకుండా మీ కుహనా బుద్ధిని ప్రదర్శించుకున్నారని ఆరోపించారు. జయ రాములు పేరు మీద ఉన్న గెస్ట్ హౌస్ తీసివేసి,వారి అహంకారాన్ని నిరూపించుకున్నారని, పేద ఎమ్మెల్యే, నిజాయితీ గల ఎమ్మెల్యే, తాను తప్ప తన వారిని ఎవరిని రాజకీయాల్లోకి రాకుండా నిజాయితీ ప్రదర్శించుకున్న జయరాములు వర్ధంతి చేసుకోవడమే తప్పా అని అన్నారు. బీసీలను వాడుకుని వారిపై పెత్తనం చేయడం, కించపరిస్తే ఊరుకునేది లేదని అన్నారు. ఉమ్మడి జిల్లాలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే కుల గణన చేసి దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని, ఉమ్మడి జిల్లాలోని ఐదు జడ్పీ చైర్మన్లు, జెడ్పిటిసిలు, ఎంపీపీలు ఎక్కువ శాతం బీసీలకు కేటాయించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీలకు, అగ్రవర్ణాలలో కోమటి, రెడ్డి, బ్రాహ్మణ, కులస్తులకు కూడా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

## అవసరం లేకున్నా.. సిజేరియన్ ప్రసవాలు చేస్తే చర్యలు తప్పవు

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్వన్ కుమార్



**వికారాబాద్, మే 29 (నిఘా న్యూస్):** అవసరం లేకున్నా సిజేరియన్ ప్రసవాలు చేస్తే చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ ప్రవేట్ ఆస్పత్రుల యజమానులకు హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆకస్మిక తనిఖీలో భాగంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలోని గాయత్రీ నర్సింగ్ హోమ్ ను తనిఖీ చేయగా అన్ని ప్రసవాలు సిజేరియన్ ప్రసవాలు చేయడం జరిగిందని గణాంకాలతో సహా తెలుస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా రోగుల వివరాలు సైతం కేసు షీట్స్ లలో అసంపూర్తిగా నమోదు చేసి ఉన్నాయని అసహనం వ్యక్తం చేశారు. దీంతో ఆసుపత్రి యజమానికి నోటీస్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కారణాలు తెలుపాలని నోటీస్ జారీ చేయడం జరిగిందని వెల్లడించారు. ప్రైవేటు ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీలకు సాధారణ ప్రసవాలు చేయడానికే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, సిజేరియన్ ప్రసవాలు చేస్తే చర్యలు తప్పవు అని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో, తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే సిజేరియన్ ప్రసవాలు చేయాలని సూచించారు. ప్రసూతి వైద్య నిపుణులు సాధారణ ప్రసవాలు చేయడానికే కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ సాయి బాబా, డిప్యూటీ మాస్ మీడియా అధికారి వి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బెల్టు షాపులకిస్తున్న బీర్ల స్టాక్

- వైన్ షాపులో దొరకని బీర్లు
- అధిక రేట్లతో బెల్ట్ షాపుల్లో సరఫరా

### లిమద్యం ప్రియులకు మొండి చెయ్యి





**పాలేరు, మే 29 (నిఘా న్యూస్):** జిల్లాలో బీర్ల కొరత ఏర్పడింది. ఏ వైన్స్ షాపులో అడిగిన బీర్లు లేవనే చెబుతున్నారు. వైన్ షాపు యజమానులు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో పాటు బీర్ల రేట్లు కూడా అమాంతం పెంచేస్తున్నారు వైన్ యజమానులు. ఎండల తీవ్రతో కాస్త చిల్ అవుదామని వైన్ షాప్ కి వెళ్తే బీర్లు లేవని చెప్పుకుంటూ, బెల్టు షాపులకు అధిక రేట్లకు విక్రయిస్తూ అడ్డదారులలో జేబులు నింపుకుంటున్నారు. వైన్స్ షాపు యజమానులు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం, తిరుమలాయపాలెం మండలంలో దమ్మాయిగూడెం వైన్ షాపుల యజమానులు మద్యం ప్రియులకు బీర్లు అడిగితే లేవంటూ బెల్ట్ షాపులకు అధిక రేటుకు విక్రయిస్తున్నారు. కనీసం ఏ బీర్లు ఉన్న ఇవ్వండి అని అడిగితే మా దగ్గర ఒక్క బీరు కూడా లేవని చెబుతున్నారు. మరి బెల్టు షాపులకు ఇచ్చే కౌంటర్లో బీర్లు ఉన్నాయని అడిగితే వెళ్లి అక్కడే కొనుక్కోండి అంటున్నారు. అక్కడ ఎమ్మార్పీ కంటే ఎక్కువ డబ్బులు అడుగుతున్నారుగా అంటే మాకు సంబంధం లేదని చెప్తున్నారు. గ్రామాలలో బెల్టు షాపులలో మాత్రం అన్ని బీర్లు దొరుకుతున్నాయి, కానీ వైన్ షాపులలో ఎందుకు దొరకలేదంటూ మద్యం ప్రియులు మండి పడుతున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత ఎక్సైజ్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటి కైనా జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుని బెల్ట్ షాపులని అరికట్టాలని వైన్ షాపులో యజమానులపై చర్యలు తీసుకోవాలని పలు ప్రజా సంఘాల నాయకులు కోరారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పూర్తి చేయాలి





### కలెక్టర్ అనురాగ్ జయంతి

**ముస్తాబాద్, మే 29 (నిఘా న్యూస్):** అమ్మ ఆదర్శ పాఠశాలల కింద ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన మరమ్మత్తు పనులు సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు.తంగళ్లపల్లి మండలం మండేపల్లి,నేరెళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు,ముస్తాబాద్ మండలం పోత్గల్,చీకోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కింద విద్యుత్ పరికరాలు, తాగు నీటి వసతి ఏర్పాటు,మరుగుదోడ్లకు మరమ్మత్తు ఇతర పనులు కొనసాగుతుండగా,కలెక్టర్ అనురాగ్ జయంతి,అదనపు కలెక్టర్ పూజారి గౌతమితో కలిసి బుధవారం పరిశీలించారు. పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు గడువులోగా యూనిఫామ్స్ అందించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. తంగళ్లపల్లి మండలం మండేపల్లిలోని భాగ్యలక్ష్మి మహిళ శక్తి టైలరింగ్ సెంటర్,ముస్తాబాద్ మండలం గూడెంలోని శ్రీ వీరాంజనేయ మహిళ శక్తి టైలరింగ్ సెంటర్ లలో స్కూల్ విద్యార్థులకు యూనిఫామ్స్ కుడుతుండగా కలెక్టర్,అదనపు కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా యూనిఫామ్స్ కుడుతున్న మహిళలతో మాట్లాడారు. రోజుకు ఎన్ని కుడుతారని ఎన్ని రోజులు ఉపాధి దొరుకుతుంది. మిగితా రోజుల్లో ఏమి చేస్తారో అడిగి తెలుసుకున్నారు. యూనిఫామ్స్ త్వరితగతిన కుట్టి సకాలంలో అందించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 41, 680 యూనిఫామ్స్ కుట్టడం లక్ష్యం కాగా, ఇప్పటిదాకా 20, 314 పూర్తి అయ్యాయి. మొత్తం జిల్లాలో 38 మహిళ సమాఖ్యాల పరిధిలోని 536 మంది మహిళలకు ఉపాధి లభిస్తుంది. ఇక్కడ డీఆర్డీఓ శేషాద్రి, డీఈఓ రమేష్ కుమార్,ఆర్అండ్ బీ డీఈ నాగరాజు,డీపీఎం సుధారాణి,ఆయా మండలాల ఎంపీడీవోలు,తహసీల్దార్లు, ఎంఈఓలు, హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# చెత్త రహిత సర్కిల్ గా అంబర్ పేట

- సర్కిల్ పరిధిలోని 64 జివిపి పాయింట్ల తొలగింపు
- డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతి దివాకర్




**అంబర్ పేట్, మే 29 (నిఘా న్యూస్):** చెత్త రహిత సర్కిల్ గా అంబర్ పేట్ ను తీర్చిదిద్దడానికి ప్రజలు తమ వంతు సహకారాన్ని అందించాలని జిహెచ్ఎంసి సర్కిల్-16 డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతి దివాకర్ అన్నారు. అంబర్ పేట పటేల్ నగర్ నుండి జీవీపీ పాయింట్‌ను జిహెచ్ఎంసి అధికారులు తొలగించి అక్కడ మహిళలతో చక్కటి ముగ్గులు వేయించి మనుషులను కాపలాగా పెట్టారు. బుధవారం ఈ జివిపి పాయింట్ ను డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతి దివాకర్, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలతలు సందర్శించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతి దివాకర్ మాట్లాడుతూ చెత్తను బహిరంగ ప్రాంతాల్లో రోడ్లపై వేయరాదని, అక్కడ చెత్త వేసిన వారికి వెయ్యి రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. చెత్త వేసిన వారిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలు ఇంటింటికి వచ్చే చెత్తరిక్షాల్లోనే చెత్తను వేయాలని సూచించారు. అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలత మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ రోనాల్డ్ రోస్, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతి దివాకర్ లా ఆదేశాల మేరకు అంబర్ పేట సర్కిల్ ను చెత్త రహిత సర్కిల్ గా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా సర్కిల్ పరిధిలోని 64 జీవిపి పాయింట్లను పూర్తిగా ఎత్తివేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు చెత్త రిక్షాలోనే చెత్తను వేయాలని, రిక్షారాని పక్షంలో స్థానిక ఎస్ఎఫ్ఏలా దృష్టికి తీసుకురావాలని ఆమె ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా పటేల్ నగర్ జీవిపి పాయింట్ వద్ద నిర్వహించిన క్యారం పోటీలలో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతి దివాకర్ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఏలు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ చుక్క ముత్తయ్యకు నేతల నివాళులు



**అడ్డగూడూరు, మే 29 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండలకేంద్రంలో సిపిఐ పట్టణ కార్యదర్శి చుక్క ముత్తయ్య బుధవారం మరణించారు. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు చుక్క ముత్తయ్య పార్థివ దేహానికి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చుక్క ముత్తయ్య సిపిఐ పార్టీలో ప్రజానాట్యమండలి కళాజాతలో చేసిన సేవలు గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చేడే చంద్రయ్య, ఉప్పుల ముత్యాలు, మోత్కూర్ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్ ,టౌన్ కార్యదర్శి మల్లేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉప్పుల శాంతి కుమార్, ఎఐవైఎఫ్ మోత్కూర్ మండలకార్యదర్శి శేఖర్ రెడ్డి, సిపిఐ మండల నాయకులు నాగిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్, బిజెపి నాయకులు నివాళులు అర్పించారు.

## మోడల్ కళాశాలలో ప్రవేశాల గడువు పెంపు




**కారేపల్లి, మే 29 (నిఘా న్యూస్):** కారేపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ ఇంటర్ కళాశాలలో విద్యార్థుల ప్రవేశాలకు గడువు ఈనెల 31 వరకు పెంచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎండి అక్తర్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ గడువు ఈనెల 25న ముగిసిందని, విద్యార్థుల తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు గడు పెంచినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## నఫీస్ ను సన్మానించిన నందమూరి రామకృష్ణ



**పీలేరు, మే 29 (నిఘా న్యూస్):** నందమూరి తారకరామారావు 101వ జయంతి వేడుకలు మంగళవారం హైదరాబాద్ నగరం లోని ఫిల్మ్ నగర్ లో ఎన్టీఆర్ సావనీర్, వెబ్సైట్ కమిటీ చైర్మన్ టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు టీడీ జనార్ధన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ తో అనుబంధం ఉన్న వ్యక్తులను, కొద్దిమంది అభిమానులను ముఖ్య అతిధి నందమూరి రామకృష్ణ చేతుల మీదుగా సన్మానించడం జరిగింది. గత దశాబ్ద కాలముగా రామారావు జీవిత విశేషాలను,ఫోటోలను,సుమారు 150 రామారావు జీవిత చరిత్రలను సేకరించిన ఆంధ్రప్రదేశ్, అన్నమయ్య జిల్లా, పీలేరుకు చెందిన నఫీస్ ను ఈ సందర్భంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు.

## భూ సేకరణపై ఆర్డీవో సమావేశం



**తూప్రాన్, మే 29 (నిఘా న్యూస్):** తూప్రాన్ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్ ఆర్ ఆర్ రీజనల్ రింగ్ రోడ్డు భూ సేకరణలో భాగంగా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రెవెన్యూ అధికారి జయచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో మండలం లోని ఇస్లాంపూర్ పరిధిలో రింగ్ రోడ్డులో భూమి కోల్పోతున్న రైతులను పిలిచి పూర్తి వివరాలను ఆర్డిఓ వివరించారు. గతంలో రింగ్ రోడ్డు విషయంలో పలుమార్లు సమావేశం జరుపగా భూసేకరణలో కొన్ని సమస్యలు ఏర్పడ్డాయని తెలిపారు.



రెడ్డి సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు, కాంగ్రెస్ నాయకురాలు దేవి రెడ్డి విజితా రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి అజయ్ కుమార్, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ జిబి శ్యామ్ రావు, టీపీసీసీ బీసీ సెల్ చైర్మన్ కట్టెల సుభాష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హరినాథ్ రెడ్డి, ఎడ్ల నరేందర్ రెడ్డి, శరత్ ముదిరాజ్, సిహెచ్ మురళీకృష్ణ, సాగర్ రెడ్డి, విశ్వం, కాంతారావు, రామ్మోహన్, శాంతమ్మ, ఫాతిమా శ్రీలత, ఫయాజ్ తదితరులు హాజరైనారు.

*-నల్లకుంట, మే 29 (నిఘా న్యూస్):*

## రేణుకా ఎల్లమ్మ తల్లి పట్నాల మహోత్సవం



**పెద్దపల్లి, మే 29 (నిఘా న్యూస్):** ఓదెల మండలంలోని గుంపుల గ్రామంలో బుధవారం రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాల మహోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అనంతరం ఆలయ కమిటీ ఎమ్మెల్యే విజయరమణ రావుని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



**వలిగొండ, మే 29 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం టేకుల సోమారం గ్రామం లో లారీ, బైక్ ఢీ కొని ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి మాలోత్ బుచ్య (65) తుర్కపల్లి మండలం పెద్దతండ గ్రామం, ఇతను బైక్ పై వలిగొండ మండలం పొద్దటూర్ గ్రామానికి వచ్చి తాటి ముంజలు తీసుకొని హైద్రాబాద్ కు వెళుతుంటే టేకులసోమారం గ్రామం వద్ద ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొని తీవ్ర గాయాలయ్యాయి చికిత్స నిమిత్తం 108 వలిగొండ అంబులెన్స్ లో భువనగిరి జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## జాతియ స్థాయిలో పథకాలు గెలుపొందాలి

### వైస్ ఎంపీపీ దార మల్లికార్జునరావు



**దమ్మపేట, మే 29 (నిఘా న్యూస్):** భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దమ్మపేట తెలంగాణ ట్రైబల్ వెల్ఫేరె రెసిడెంటల్ స్కూలు గ్రైండ్ లో జరగుతున్న జిల్లా అథ్లెటిక్స్ సెలక్షన్ ట్రయల్స్ ను వైస్ ఎంపీపీ దార మల్లికార్జునరావు ఒలింపిక్ జండా ఊపి పరుగుపందెం ను ప్రారంభించారు. ఈ సందర్భముగా అయన మాట్లడుతూ జిల్లా నలుమూలల క్రిడాకారులు రావటాన్ని అభినందించారు. రానున్న రాష్ట్ర, జాతియ పోటిలలో పథకాలు గెలుపొంది భద్రాద్రి జిల్లా పేరును జాతియ స్థాయి నిలపాలని తెలిపారు. జిల్లా అథ్లెటిక్ కోచ్ పి.నాగేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలకు అథ్లెటిక్ కోచ్ లు జె.కృష్ణ, జె.గిరి ప్రసాద్ ,సారపాక ఐటీసీ స్కూలు పీడీ దుర్గ రావు, ట్రైబల్ వెల్ఫేరె పీడీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. జిల్లా ఆథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ మాట్లడుతూ జిల్లా నలు మూలల నుండి షుమారు 120 మంది అథ్లెట్ల పాల్గొన్నరని ,ఇందులో నుండి 30 మంది ప్రతిభ చుపినవారిని జూన్ 6 వ తేదీ హనుమకొండలో జరగనున్న రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీలకు పంపుతామని తెలిపారు.

## నేడు సిఐటియు ఆవిర్భావ దినోత్సవం




**మంథని, మే 29 (నిఘా న్యూస్):** సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బుధవారం మంథనిలో సిఐటియు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ దేశంలో కార్మిక ఉద్యమాలకు బ్రాండ్ అంబాసిడర్ గా నిలిచిన సిఐటియు 1970లో మే 30న ఆవిర్భవించిందని అన్నారు.ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని మండల కేంద్రాలలో ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈనెల 30న మంథనిలో ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సెమినార్ నిర్వహించడం జరుగుతుందని ఈ సెమినార్ కు రాష్ట్ర నాయకులు హాజరవుతారని అన్నారు. ఉద్యోగ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.రవి,సమ్మయ్య, శంకర్, మంథని సమ్మయ్య, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం జిల్లాలో తొలి ఫలితం ఆమదాలవలస

### చివరి ఫలితం పాతపట్నం

### అర్ధరాత్రి వరకుఎంపీ ఓట్ల లెక్కింపు




**శ్రీకాకుళం, మే 29 (నిఘా న్యూస్):** సార్వత్రిక ఎన్నికల ఫలితాల వెల్లడికి సమయం దగ్గర పడుతోంది. ఈవీఎంల్లో నేతల తలరాతలు భద్రంగా ఉన్నప్పటికీ వారి జాతకం జూన్ 4న తేలనుంది. ముందుగా ఆమదాలవలస చివరాఖరున పాతపట్నం నియోజకవర్గాల ఫలితం వెల్లడికానుంది. జిల్లాలో శ్రీకాకుళం పార్లమెంట్ తో పాటు 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈ నెల 13న ఎన్నికలు నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా 18,63,520 ఓటర్లు ఉండగా 14,17,959 ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఎచ్చెర్లలోని శివానీ ఇంజినీరింగ్ కళాశాలలో ఈవీఎంలు భద్రపరిచారు. జూన్ 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. నిబంధన ప్రకారం తక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్న నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ముందుగా చేపట్టాలి. జిల్లా వ్యాప్తంగా 2,357 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి.వీటిలో అతి తక్కువగా ఆమదాలవలసలో 259 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఈ మేరకు ఆమదాల వలస నియోజకవర్గం ఈవీఎంలను ముందుగా తెరిచి ఓట్లు లెక్కించి మధ్యాహ్నం 3 గంటలకు తొలి ఫలితం వెల్లడించనున్నారు.ఆ తర్వాత శ్రీకాకుళం నియోజకవర్గం ఫలితం వెల్లడిస్తారు.తర్వాత వరుసగా పలాస,ఇచ్ఛాపురం, నరసన్నపేట,ఎచ్చెర్ల నియోజకవర్గాల ఎన్నికల ఫలితాలు వెల్లడవుతాయి. సుమారుగా సాయంత్రం 4 గంటలకు పూర్తిస్పష్టతతో తెలుస్తుంది.జిల్లాలో అధికంగా 332 పోలింగ్ కేంద్రాలు ఉండడంతో పాతపట్నం నియోజకవర్గం ఫలితం చివరిలో తేలనుంది.ఇక శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల ఫలితాలు మాత్రం అర్ధరాత్రి వరకు సమయం పట్టే అవకాశముంది. 2019 ఎన్నికల్లో ఎంపీ ఓట్ల లెక్కింపు ప్రక్రియ రాత్రి 3 గంటల వరకు పూర్తికాలేదు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో ప్రారంభం పోస్టల్ బ్యాలెట్ ఓట్లపై ప్రతిపక్షం గంపెడాశలు పెట్టుకోగా వాటితో తమకు గండం తప్పేలాలేదని అధికారపార్టీ ఆందోళన చెందుతోంది.గతంలో కాకుండా ఈసారి పోస్టల్‌బ్యాలెట్ ఓట్లు ముందుగా లెక్కించనున్నారు. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కిస్తారు. జిల్లావ్యాప్తంగా 38,865 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలయ్యాయి. ఇవి ఎవరి తలరాతను మార్చేస్తాయోనని మంత్రులు అధికారపార్టీ ఎమ్మెల్యేలు బెంబేలెత్తుతున్నారు.అరగంట నుంచి గంటలో లెక్కింపు పూర్తిచేసి 8.30 లేదా 9 గంటల నుంచి ఈవీఎంలలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టనున్నారు. రౌండ్ల వారీగా లెక్కింపు ఈవీఎంలలో ఓట్ల లెక్కింపు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు 1300 మంది సూపర్‌వైజర్లు, మైక్రోఅబ్జర్వర్లు, కౌంటింగ్ సూపర్‌వైజర్‌లను నియమించారు.రౌండ్లవారీగా ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఆమదాలవలస నియోజకవర్గానికి 19 రౌండ్లు, పాతపట్నం 24 రౌండ్లు, ఇచ్ఛాపురం 22 రౌండ్లు, పలాస 21 రౌండ్లు, టెక్కలి 23 రౌండ్లు, శ్రీకాకుళం 20 రౌండ్లు, ఎచ్చెర్ల 23 రౌండ్లు, నరసన్నపేట 21 రౌండ్లుగా లెక్కింపు జరగనుంది.

# నఖిలీ విత్తనాలపై ఉక్కు పాదం

### ఏవో ఉమా మహేశ్వర్ రెడ్డి



**కారేపల్లి, మే 29 (నిఘా న్యూస్):** సింగరేణి మండల వ్యాప్తంగా విత్తన విక్రయ దుకాణదారులు షాపుల తనిఖీల చేపట్టారు.నకిలీ విత్తనాలు విక్రయిస్తే వారి షాప్ కు సంబంధించిన లైసెన్సులను రద్దు చేయడంతో పాటు, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కారేపల్లి ఏవో ఉమామహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ మాసం నుంచి వ్యవసాయ సీజన్ మొదలు కావడంతో రైతులు విత్తనాలు కొనుగోలుకు మందుల షాపును ఎంచుకుంటారు. షాప్ ఓనర్లు రైతులకు నకిలీ విత్తనాలు, పంట మంచిగా వస్తుందని నమ్మబలికిన మాటలు చెప్పవద్దని కోరారు. ప్రభుత్వం సరఫరా చేసే విత్తనాలు రైతులకు సురక్షితమైన విత్తనాలను, ఎరువులను అమ్మాలని తెలిపారు. రైతుకు విత్తనాలు, ఎరువుల కొనుగోలు రసీదులు తప్పని సరిగా రైతుకు అందజేయాలని తెలియజేశారు. రైతు ఏ షాప్ దగ్గర విక్రయిస్తారో అదే షాప్ లో రసీదుని పొందవలెనని తెలిపారు. గోనె సంచులతో ప్రైవేటు వ్యక్తులు నకిలీ విత్తనాలతో గ్రామాలలో తిరుగుతారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని రైతులకు తెలియజేశారు. రసీదు లేకుండా ఎలాంటి విత్తనాలు, ఎరువులు విక్రయించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతు విత్తనాలు కొనేటప్పుడు గవర్నమెంట్ ముద్ర ఉన్న సంచులనే కొనాలని అన్నారు. ప్యాకెట్ పై డి ఓ డి డేటా టెస్టింగ్, డిఓపి డేట్ ఆఫ్ మ్యానుఫ్యాక్చరింగ్, ఎక్స్పైరీ డేట్ వంటివి చూసుకొని రైతులు విత్తనాలను కొనాలని అన్నారు. రైతుకు పంట చేతికి వచ్చేవరకు బిల్లులను దాచుకోవాలని అన్నారు. ఎమ్మార్పీకి మించి విత్తనాలను కొనొద్దని తెలిపారు.

# రైతు వేదికలో పామాయిల్ పెంపకంపై అవగాహన




**ఏటూరు నాగారం, మే 29 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని రైతు వేదికలో ఫామాయిల్ పెంపకంపై రైతుల అవగాహనా సదస్సులో ఏటూరు నాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు, మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ ఫామ్ ఆయిల్ సాగులో రైతులు ఆసక్తి చూపించి వీలైనంత వరకు ఎక్కువ ఎకరాలలో సాగు చేయాలని, విత్తనాలు కూడా అందుబాటులో ఉన్నాయని ఫామ్ ఆయిల్ ద్వారా అధికదిగుబడి,లాభాలువాస్తయని తెలిపారు. అదేవిధంగా రైతును రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని,ఖరీఫ్ సీసన్ పంట సాగు చేసే సమయం సమీపిస్తున్న క్రమంలో రైతులు జాగ్రత్తలు పాటించాలని విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి తప్పనిసరిగా రసీదును తీసుకోవాలని,విత్తన ప్యాకెట్ బిల్లులను పంటకాలం పూర్తి వరకు భద్రంగా దాచుకోవాలని,వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధికృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని,నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి రైతుల మోసపోవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్,జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య,టౌన్ అధ్యక్షులు ఎండీ సులేమాన్,టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండీ గౌస్ పాషా, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చేల వినయ్, సొసైటీ డైరెక్టర్ వంగపండ్ల రవి,పొలబోయిన గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాల వ్యాపారం

- రూపాయి వస్తువును రెండు రూపాయలకు అమ్ముతున్న వైనం
- లంచాల మత్తులో విద్యాశాఖ
- దోపిడీని అరికట్టలేని ప్రభుత్వం
- విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన
- ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్




**కరీంనగర్, మే 29 (నిఘా న్యూస్):** కరీంనగర్ జిల్లాలో డీఈఓ, డిఐఈఓ అండదండలతోనే ప్రైవేట్ పాఠశాల,జూనియర్ కళాశాలల వారు విద్య వ్యాపారం చేస్తున్నారని పాఠశాల కళాశాలల్లోనే స్టేషనరీ వస్తువులు అమ్ముతూ అధిక దోపిడి చేస్తున్న అధికారులు పట్టించు కోవడం లేదని పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకి ఫీజులు నియంత్రణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ నగర ఆఫీస్ బేరర్స్ సమావేశం బద్దం ఎల్లారెడ్డి భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా మచ్చ రమేష్ మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల,జూనియర్ కళాశాలల వారు అనుమతులు రాకముందే ప్రచారం, అడ్మిషన్లు నిర్వహిస్తు ఆ భవనంలోనే కార్యకలాపాలు కొనసాగిస్తున్న విద్యాశాఖ,ఇంటర్మీడియట్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కరీంనగర్ జిల్లాలో ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యా వ్యాపారం చేస్తూ అక్షరాలతో లక్షల రూపాయలు దోపిడీ చేస్తున్నారని, నిబంధనలకు విరుద్ధంగా టెక్నో, ఈ టెక్నో, ఒలంపియాడ్, వరల్డ్, ఐఐటి అని హోర్డింగ్స్ ద్వారా విస్తృత ప్రచారం చేస్తున్న ఎందుకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదని, ఇప్పటికే అనేక పాఠశాలలల్లో ఆవరణలోనే వచ్చే విద్యాసంవత్సరం పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అమ్ముతున్నారని, బయట పుస్తకాలు అనుమతించమని తమ వద్ద కొనలంటూ బయటి రేట్ కంటే అధికంగా విద్యాసంస్థల ఆవరణలో అధిక ధరలకు బహిరంగంగా అమ్ముతున్నారని విమర్శించారు. మౌలిక వసతుల కల్పనలేదని, ప్రైవేట్ జూనియర్ కళాశాలలకు అనుమతులు ఒకచోట నిర్వహణ మరొక చోట ఉన్నాయని స్టడీ మెటీరియల్ కళాశాలల్లోనే అమ్ముతున్నరని కళాశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా ఇరుకు గదుల్లో తరగతుల నిర్వహణ చేస్తున్న ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే కరీంనగర్ జిల్లాలో నిబంధన విరుద్ధంగా అనుమతులు లేకుండా నిర్వహణలో ఉన్న, ఇష్టానుసారంగా ఫీజుల దోపిడీ చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై కళాశాలలపై చర్యలు తీసుకొని అనుమతి లేని పాఠశాల,కళాశాలల పేర్లు బహిర్గతం చేయాలని లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డీఈఓ, డిఐఈఓ ఛాంబర్లను ముట్టడిస్తామని రమేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి మామిడిపల్లి హేమంత్ ఏఐఎస్ఎఫ్ నాయకులు కసిరెడ్డి సందీప్ రెడ్డి, వినయ్,సాయి,పొన్నం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



నాగారం మున్సిపల్ పరిధి రాంపల్లిలోని శ్రీనివాస నగర్ కాలనీలో కిడ్జీ ప్లే స్కూల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా చైర్మన్ చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ హాజరై కిడ్జి స్కూల్ ను ప్రారంభించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ నేటి పిల్లలే రేపటి పౌరులని కొనియాడుతూ పిల్లలకు అన్ని వసుతలతో ప్రామాణికమైన జ్ఞానాన్ని అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంబల రమేష్, స్కూల్ ప్రిన్సిపాల్ వి.మంజు, స్కూల్ సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

*-నాగారం, మే 29 (నిఘా న్యూస్):*

## పిట్లం రవీందర్ పదవి విరమణ

### ఆల్ ఇండియా రేడియోలో 35 ఏళ్లు సేవలు



**హైదరాబాద్, మే 29 (నిఘా న్యూస్):** ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని ఆలిండియా రేడియో స్టేషన్ కేంద్ర ప్రభుత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఇంజనీరింగ్ శాఖ బలరాం యాదవ్ అన్నారు. నాంపల్లి ఏఐఆర్ కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ టెక్నీషియన్ పిట్లం రవీందర్ ముదిరాజ్ 35 ఏళ్లుగా విధులు నిర్వహించి పదవి విరమణ చేస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సభకు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ప్రముఖ జానపద కళాకారుడు జీ.మల్లేష్, రవీందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాశమోని శ్యాంరావు ముదిరాజ్, పి.లావణ్య, ఎస్.విజయలక్ష్మి, దయానంద్, ఏఐఆర్ సిబ్బంది, యోగా గురువు ఎస్.రామకృష్ణ శాస్త్రిలు ఘనంగా సన్మానించారు. అమెరికా పర్యటనలో ఉన్న తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ మెసేజ్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.

## శానిటరీ జవాన్ కు మేయర్ సాయం



**రాజేంద్రనగర్, మే 29 (నిఘా న్యూస్):** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న శానిటరీ జవాన్ నరేందర్ కు బుదవారం ఉదయం యాదవ మిత్ర కమాన్ వద్ద ప్రమాదం జరిగింది.దీంతో నరేందర్ ఎడమ చేతి ఎల్బో జాయింట్ విరిగినది.సమాచారం తెలుసుకున్న జాగిర్ మేయర్ లత గౌడ్ వెంటనే నరేందర్ ను పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. మేయర్ మాట్లాడుతూ కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన అండగా ఉంటానని అన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్ శానిటరీ జవాన్లు సురేష్, యాదగిరి, జగన్, మల్లేష్,వెంకటేష్, లక్ష్మీనారాయణ సుభాష్, చక్రి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఏగోలపు చిన్నారులకు బంగారు నంది అవార్డు



**పెద్దపల్లి, మే 29 (నిఘా న్యూస్):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ లో కరోనా విపత్కర సమయంలో చేసిన సేవా కార్యక్రమాలకు గాను పుట్టినరోజు వేడుకలు, డిసెంబర్ 31 వేడుకలు వద్దని చేస్తున్న ఛాలెంజ్ ప్రోగ్రాంలకు గాను చిన్నారులు ఏగోలపు జ్యోషిక , ఏగోలపు కౌశిక్ లకు బంగారు నంది అవార్డు 2024 ఇందిర ఫౌండేషన్ అధ్యక్షురాలు డా.ఎన్ ఇందిర, ప్రధాన కార్యదర్శి డా.ఆలూరి విల్సన్ ఆధ్వర్యంలో ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా సినీ నటులు, దర్శకులు నిర్మాత పంజాల జైహింద్ గౌడ్,ప్రముఖ దర్శకుడు ఎస్ వి కృష్ణరెడ్డి,ప్రముఖ నిర్మాత కె అచ్చిరెడ్డి, సినిమా నటులు చింతకుంట రామ్ మానిక్, జబర్దస్త్ ఆర్టిస్ట్ సునామీ సుధాకర్, సద్దాం హుస్సేన్,చిక్కడపల్లి సి ఐ ఏ. సీతయ్య, రాయవరపు భువన, దర్శిని సినిమా హీరోయిన్ దర్శిని గార్ల చేతుల మీదుగా ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్ వారు ఏగోలపు జ్యోషిక ,ఏగోలపు కౌశిక్ లకు బంగారు నంది అవార్డు - 2024అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారులు జ్యోషిక, కౌశిక్ లు మాట్లాడుతూ కరోన విపత్కర సమయంలో చేసిన సేవలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేసిన ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ ఎన్ ఇందిరకు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆలూరి విల్సన్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయం



**వలిగొండ, మే 29 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం భువన గిరి పార్లమెంటు నియోజక వర్గ వ్యాప్తంగా ఏడు నియోజకవర్గంలో ఉన్న మన యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ బలపరిచి న వరంగల్ నల్లగొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమని భువనగిరి పార్లమెంటు ఇంచార్జ్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేట్ సురేష్ అన్నారు.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోపారాజుపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి నకేరకల్ ఎమ్మెల్యే వేముల వీరేశమును శుభ కార్యక్రమం లో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.

-వలిగొండ, మే 29 (నిఘా న్యూస్):

## పంటలపై రైతులకు అవగాహన

### లైసెన్స్ కలిగిన డీలర్ల దగ్గరే విత్తనాలు తీసుకోవాలి



**ధర్మపురి, మే 29 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండల కేంద్రంలో రైతు వేదికలో వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. వానాకాలం పంట సాగుపై మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్ఎంఎస్ పూర్ణిమ రైతులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో పూర్ణిమ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ లైసెన్సు కలిగిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి రసీదును తప్పకుండా తీసుకోవాలని సూచించారు. పంటకాలం ముగిసే వరకు రసీదును భద్రపరచుకోవాలని తెలిపారు. అనంతరం ధర్మారంలోని బాలాజీ ట్రేడర్స్ దుకాణంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, విత్తనాల నిల్వలు, వాటి నాణ్యత ప్రమాణాలతో పాటు పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## అంబర్ పేట పూర్వ విద్యార్థుల సమ్మేళనం





**హైదరాబాద్, మే 29 (నిఘా న్యూస్):** అంబర్ పేట ప్రభుత్వ పాఠశాలలో 1975-76 సంవత్సరానికి చెందిన పదవ తరగతి విద్యార్థుల సమ్మేళనం బుధవారం జరిగింది. రేపటి అవసరాల కోసం ప్రతి నెల కొంత మొత్తాన్ని జమ చేసుకోవాలని తీర్మానించారు. ఈ సందర్భంగా వృద్ధాప్యంలో నిలకడైన ఆరోగ్యం కోసం తీసుకోవలసిన జాగ్రత్తలను గూర్చి తోటి విద్యార్థి డా.ఏడెల్లి బలరాం వివరించారు. అదే సమయంలో వృద్ధాప్యంలో మానసిక స్థితి అనే అంశంపై బాలేశం కడారి దిశా నిర్దేశం చేశారు. ఇంట్లో కొడుకులు కూతుళ్లు కోడళ్ళు మనవలతో వ్యవహరించాల్సిన తీరును గూర్చి వివరిస్తూ అతి జాగ్రత్తలు చెప్పరాదని కోరారు. కుటుంబ సభ్యులతో సరదాగా గడుపుతూ తక్కువగా మాట్లాడి ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ విద్యార్థిగా ఉత్తమ విద్యార్థిగా బహుమతులు అందుకున్న ఎం.బాలాజీ, సోములు సోములు గోవర్ధన్ రామచందర్ గురు లింగం సి.కృష్ణ ఏ రమేష్ కుమార్ ఏ, రమేష్ కుమార్ నరేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలం జాగ్రత్తలపై కలెక్టర్ సమీక్ష



**కొత్తగూడెం, మే 29 (నిఘా న్యూస్):** బుధవారం ఐ డి ఓ సి సమావేశ మందిరంలో వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి పాటించాల్సిన జాగ్రత్తల గురించి సంబంధిత అ ధికారులతో సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల నిర్వహించారు. ఇందులో భాగంగా పరిసరాల పరిశుభ్రత గురించి రాపిడ్ రెస్పాన్స్ టీమ్స్, జిల్లా ప్రాథమిక వైద్య కేంద్రం స్థాయిలో పాటు చేయడం జరిగిందని అధికారులు కలెక్టర్ వివరించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డెంగ్యూ మలేరియా కేసుల నివారణ గురించి ఇంటింటిని సందర్శించి చివర కేసులను గుర్తించి, తగిన వైద్యం అందించి ఆరోగ్య కేంద్రానికి పంపించాలని కారులను ఆదేశించారు. రాబోయ వర్షాకాలంలో ముందు జాగ్రత్తగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడానికి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. మున్సిపాలిటీ పరిధి లో కాలువలు పూడిక తీయించాలని మున్సిపల్ కమీషనర్ లను ఆదేశించారు. గ్రామ పంచాయతీ లలో పారిశుద్ధ సిబ్బంది తో కాలువ ల లో గల బురద తీయించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ డెంగ్యూ మరణాలు జరగకుండా ముందస్తుగా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారి శిరీష, డాక్టర్ రవి బాబు, డాక్టర్ రాధా మోహన్, డాక్టర్ రాకేష్ కుమార్, డాక్టర్ స్పందన, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పక్షుల కోసం ఆహారం నీటి వసతికి ఏర్పాట్లు

### దామోదర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

### రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**ధర్మపురి, మే 29 (నిఘా న్యూస్):** పక్షుల కోసం మరో కొత్త ఆలోచనకు ఎన్ఆర్ఐ కొలుముల దామోదర్ యాదవ్ శ్రీకారం చుట్టారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో కొలుముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పక్షులకు ఆహారం, నీటి వసతి కోసం ప్రత్యేకంగా స్టాండ్లను తయారు చేయించారు. వీటిని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు బుధవారం ప్రారంభించారు. ప్రస్తుతం 200 స్టాండ్లను పక్షులకు ఆహారం దొరకని వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసి రోజువారీగా ఆహారం, నీరు స్టాండ్ల ద్వారా అందించేందుకు దామోదర్ యాదవ్ సంకల్పించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ కొలుముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ప్రత్యేకంగా పక్షుల కోసం స్టాండ్లను తయారు చేయించి, వాటికి ఆహారం, తాగునీటిని అందించాలనే దామోదర్ యాదవ్ ప్రయత్నం ఎంతో గొప్పదని కొనియాడారు. ఈ వినూత్నమైన ఆలోచనతో గొప్ప మానవత్వవాదిగా కొలుముల దామోదర్ యాదవ్ అందరి



ప్రశంసలు పొందుతున్నారని శ్రీధర్ బాబు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏకేవై జాతీయ మెంబర్ సాదినేని మహేందర్ యాదవ్, ఫౌండేషన్ ఇంచార్జ్ వేల్పుల నాగరాజు, ఎలుక రాజు, జంగ మహేందర్, సంగ రంజిత్, కమాన్ పుర్ మండల వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్, దామోదర్ యాదవ్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ లెజెండరీ పురస్కార ప్రదానం

### పురస్కారం అందుకున్న బ్రహ్మశ్రీ సద్గుణాచారి

**ముస్తాబాద్, మే 29 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం జిల్లా అధ్యక్షుడు బ్రహ్మశ్రీ రాజూరి సద్గుణాచారికి వాస్తు జ్యోతిష్య రంగంలో గత 30 సంవత్సరాలుగా వారు చేస్తున్న కృషిని గుర్తించి విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ వారు విశ్వకర్మ లెజెండరీ-2024 పురస్కారాన్ని హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన పురస్కార సభలో అందజేశారు. బ్రహ్మశ్రీ రాజూరి సద్గుణాచారి వంశపారంపర్యంగా వస్తున్న కార్పెంటర్ కులవృత్తిని చేస్తూ వంశపారంపర్యంగా వస్తున్న పౌరోహిత్యాన్ని వారి తండ్రి నుండి అభ్యసించి గత 30 సంవత్సరాలుగా సేవలనందిస్తున్నారు. పౌరోహిత్యమే కాకుండా వాస్తు జ్యోతిష్య శాస్త్రం లో మంచి పట్టు సాధించిన వీరు చుట్టూ ఐదు మండలాలకు వీరి సేవలు అందుతున్నాయి. గ్రామ స్థాయిలోనే కాకుండా జిల్లాస్థాయిలో వీరు విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం జిల్లా అధ్యక్షులుగా కొనసాగు తున్నారు. ఇటు సాంప్రదాయకంగా వస్తున్న ధార్మిక, ఆధ్యాత్మిక సేవతో పాటుగా సాంఘిక సేవలో కూడా వారు తమదైన



గుర్తింపును తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమానికి శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శ్రీకాంతేంద్ర స్వామివారు, స్థపతి, పద్మశ్రీ అవార్డు గ్రహీత బ్రహ్మశ్రీ వేలు ఆనందాచారి, వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ విశ్వనాథుల పుష్పగిరి, బ్రహ్మశ్రీ తల్లోజు ఆచారి, బ్రహ్మశ్రీ లక్ష్మీ నారాయణ, బ్రహ్మశ్రీ దార్ల కాళిదాస్, డా.నీలిమ, బ్రహ్మశ్రీ తాటికొండ రంగబాబు, బ్రహ్మశ్రీ అన్నబీమోజు జితేంద్ర చారి, బ్రహ్మశ్రీ కొండపి గణేష్ బాబు ప్రముఖులు పాల్గొన్నారు.

# టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలపై సమీక్ష



### జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశం


**వనపర్తి, మే 29 (నిఘా న్యూస్):** పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 3 నుండి ప్రారంభమయ్యే అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద పోలీస్ భద్రత, బందోబస్తు ఏర్పాట్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ తదితర ఏర్పాట్లు పక్కాగా ఉండాలన్నారు. ఆర్టిసి బస్సులు సమయానికి నడపాలని, ప్రతి పరీక్ష కేంద్రం వద్ద మౌలిక వసతులతో పాటు ప్రథమ చికిత్స కిట్లతో ఏ ఎన్.యం, ఆశా వర్కర్లను నియమించాలని వైద్య అధికారిని ఆదేశించారు. పరీక్షలు జరుగనున్న ప్రాంతంలో 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచే విధంగా చూడాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో సి.సి టి.వి కెమెరాలు ఉండేవిధంగా చూడాలని కోరారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, ఇతర శాఖల అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

# పశువులకు ఆహారంగా మారిన హరితహారం మొక్కలు



## పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో పేరుకుపోయిన సమస్యలు

**పాలేరు, మే 29 (నిఘా న్యూస్):** పల్లె సీమల సమగ్ర అభివృద్దే లక్ష్యంగా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018ని శాసనమండలిలో ప్రవేశపెట్టింది. పౌరులకు జవాబు దారితనంగా బాధ్యతలు ఉండేలా ప్రతిపాదనలు చేసింది. నిబంధనలు ఉల్లంఘించే వారిపై గ్రామ పంచాయతీలు జరిమానా విధించే అధికారాన్ని పంచాయతీలకు కల్పించింది. మొదటి తప్పుకు కొంత జరిమానా, మళ్లీ తప్పు పునరావృతం అయితే రెండో జరిమానగా, కొంత జరిమానాలను విధించే చట్టం గ్రామ పంచాయతీల కార్యదర్శులకు చట్టాల్లో చమకు వచ్చింది. అంతేకాకుండా గ్రామాల్లో రోడ్లపై అమ్మకాలను నిషేధించే వేసులుబాటును కూడ కల్పించింది. రోడ్లపై మురుకు నీరు వదలడం, స్థల ఆక్రమణకు కఠిన చర్యలు, అనుమతి లేకుండా నాళాలపై అక్రమ నిర్మాణాలు చేపడితే జరిమానా విధించడం, వంటి ఎన్నో చట్టాలు తీసుకొచ్చింది. ముఖ్యంగా పంచాయతీలు రెండు నెలలకు ఒకసారి గ్రామసభ ఏర్పాటు చేయడం, పారిశుధ్యం, వీధి దీపాలు, మొక్కల పెంపకం, స్మశాన వాటిక ప్రణాళికల రూపకల్పన పంచాయతీల ప్రధాన బాధితులు గా చట్టంలో పేర్కొన్నారు. కానీ ఖమ్మం జిల్లా, పాలేరు నియోజకవర్గం, తిరుమలాయపాలెం మండలంలోని వివిధ గ్రామాల్లోని విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులు పంచాయతీరాజ్ చట్టాలకు విరుద్ధంగా పనులు చేస్తున్నారు. తెట్టెలపాడు గ్రామంలో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శి పూర్తిస్థాయిలో విధులు నిర్వహించకుండా కార్యాలయానికి తాళాలు వేసి వెళ్లిపోయాడు. అంతేకాకుండా కార్యాలయంలోకి పశువులు చొరబడ్డది కూడా గమనించకుండా బయట గేటుకు తాళాలు వేసి వెళ్లడంతో కష్టపడి నాటిన వృక్షాలను ఆ దూడ కడుపునిండా మేస్తున్నాయి. అంతే



కాకుండా మరి కొందరు కార్యదర్శులు ఒంటి పూట వీధులకే హాజరవుతూ మండల అధికారులు బురిడీ కొట్టిస్తున్నారు. కొందరైతే వీధి దీపాల్ని ఆర్పటమే మర్చిపోవడంతో మధ్యాహ్నం కూడా వీధి దీపాలు వెలుగుతున్నాయి, మరికొన్ని గ్రామాలలో పారిశూధ్యని గాలికి వదిలేశారు. ఇలా ఇష్టానుసారంగా మండలంలోని కొందరు కార్యదర్శులు బురిడీ కొట్టించి వారి విధులను దుర్వినియోగం చేస్తూ ప్రజల సొమ్ముని జీతాలుగా పొందుతున్నారు. దీంతో ప్రజా సంఘాలు మండిపడుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, స్పందించి సంబంధిత అధికారుల పై చర్యలు తీసుకోవాలని మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు కోరుకుంటున్నారు.

## ఖరీఫ్ లో అవసరమైన..

- విత్తనాలు అందుబాటులో ఉంచాలి
- వానాకాలం ప్రారంభం కాగానే రైతు భరోసా నిధులు అందజేయాలి
- సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి, మే 29 (నిఘా న్యూస్):** వానకాలం సీజన్ వ్యవసాయ పనులు ప్రారంభం కాకముందే, జూన్‌లోనే ఎకరానికి రూ.7,500 చొప్పున రైతుభరోసా నిధులు విడుదల చేయాలి. ఉమ్మడి రాష్ట్రంలో ఎరువులు, విత్తనాల కోసం చెప్పులు లైన్‌లో పెట్టి ఎరువులు కొనుగోలు చేసేవారని ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో మళ్లీ పాస్‌బుక్‌లు లైన్‌లో పెట్టే పరిస్థితి నెలకొన్నదని ఆందోళన వ్యక్తం చేసారు. నకిలీ విత్తనాలపై వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. నకిలీ విత్తనాలు సరఫరా చేస్తే పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి షాపుల లైసెన్సు రద్దు చేయాలని తెలిపారు. వ్యవసాయ అధికారులు నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి షాపు ముమ్మర తనిఖీలుగా చేపట్టాలని పేర్కొన్నారు. రైతులకు సబ్సిడీ పై ఎరువులు, విత్తనాలు అందించి, బ్యాంకుల ద్వారా రుణాలు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. వనగండ్ల వర్షంతో నష్టపోయిన మామిడి రైతులను, వరి ధాన్యం తడిసి నష్టపోయిన రైతాంగాన్ని నష్టపరిహారం ఇచ్చి ఆదుకోలన్నారు. ప్రభుత్వం సూచించిన విత్తనాలనే కొనుగోలు చేయాలని సూచించారు.

## దేవేందర్ నగర్ లో అక్రమ వసూళ్లు



బోడుప్పల్, మే 29 (నిఘా న్యూస్): దేవేందర్ నగర్ లో కొంతమంది రెవెన్యూ అధికారులను అడ్డం పెట్టుకుని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని దేవేందర్ నగర్ కాలనీ వ్యవస్థాపకులు వాసూరి ఉప్పలయ్య ఆవేదన వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకుదేరువు కోసం వివిధ ప్రాంతాల నుండి హైదరాబాదుకు వచ్చిన ప్రజలకు 35 సంవత్సరాలు పోరాటం చేసి పేద ప్రజల్ని ఏకం చేసి అప్పటి ప్రభుత్వం ద్వారా సుమారు 500 పట్టా సర్టిఫికెట్లు,60 గజాల చొప్పున స్థలం ఇవ్వడం జరిగింది. ఇప్పుడు ఇదే ప్రాంతంలో కొంతమంది రెవెన్యూ అధికారులను అడ్డుపెట్టుకొని పేదవాడిపై జులుం చూపిస్తూ వసూళ్లకు పాల్పడుతున్నారు. పేదవాడు 60 గజాల్లో ఇల్లు నిర్మాణం చేసుకుంటే వీరికి లంచాలు ఇవ్వకుంటే అనేక ఇబ్బందులు పెడుతూ వసూలు చేసుకుంటున్నారు. ఈ వసూళ్ళ దొంగలను భరతం పట్టాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.


## భద్రకాళి ఆలయంలో వాకాటి కరుణ పూజలు



**వరంగల్, మే 29 (నిఘా న్యూస్):** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని వరంగల్ లోని కాకతీయ విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్స్ లర్ గా నియమితులైన ప్రభుత్వ కార్యదర్శి, సీనియర్ ఐఏఎస్ అధికారి వాకాటి కరుణ సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన వాకాటి కరుణకు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఆది శంకరాచార్యులను, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం అమ్మవారికి ప్రదక్షిణ చేసి ఆలయంలో ప్రవేశించే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింప జేశారు. పూజా అనంతరం ఆలయ మహా మండపంలో కరుణ కి ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, సురేష్ శర్మ దత్త సాహిత్ శర్మ, సంతోష్ శర్మ అమ్మవారి శేషవస్త్రములు బహుకరించి ప్రసాదములు అందజేశారు. ఆలయం చుట్టూ మాడవీధులు తదితర అభివృద్ధి కార్యక్రమాల విషయాని అడిగి తెలుసుకుని తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## మేడారం పూజరుల దీక్ష విరమణ

### వరంగల్ లోని వేయి గజాల స్థలం ఇప్పిస్తానని భరోసా కల్పించిన మంత్రి సీతక్క





**మేడారం, మే 29 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా తాడ్వాయి మండలం శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ పూజారులు బుధవారం దీక్ష చేపట్టగా విషయం తెలుసుకున్న రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మేడారం వెళ్లి పూజారుల దీక్షను నిర్మింప చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో సెంట్రల్ జైలుకు ఎదురుగా మేడారం సమ్మక్క సారలమ్మ ధార్మిక భవన్ ను వేద పాఠశాల నిర్వహణకు ఇస్తున్నారని సమ్మక్క సారలమ్మ పూజారులు దీక్ష చేపట్టారని వీరికి ఎన్నికల కోడ్ ముగియగానే అక్కడ ఉన్న వేయి గజాల స్థలం సమ్మక్క సారలమ్మ పూజారులకు అప్పగించే భాధ్యత తనదని, రెండు రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి శాశ్వత పరిష్కారం చేస్తానని మంత్రి సీతక్క పూజారులకు హామీ ఇచ్చారు. అనంతరం సమ్మక్క సారలమ్మ వన దేవతలను దర్శించుకోగా గిరిజన పూజారులు సీతక్కకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వన దేవతల దీవెనలు ఆశీస్సులు రాష్ట్ర ప్రజలకు ఉండాలని సీతక్క దేవతలను కోరుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా కౌంటింగ్ ప్రక్రియకు సన్నద్ధం కావాలి

## కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి విపి.గౌతమ్

ఖమ్మం, మే 29 (నిఘా న్యూస్): లోకసభ సాధారణ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ నిబంధనల ప్రకారం ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధం కావాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.పి.గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో లోకసభ సాధారణ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణపై కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ సహాయకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూన్ 4న ఉదయం 8 గంటలకు ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల నందు ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి, అశ్వారావుపేట, కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్ లకు సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, ముందస్తుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ఉంటుందని అన్నారు. కౌంటింగ్ నిర్వహించే సమయంలో అధికారులు, సిబ్బంది నిబంధనలను గుర్తుంచుకోవాలని, ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని, కౌంటింగ్ హాల్లో అధికారులు, సిబ్బంది మౌనంగా ఉండాలని, ఎటువంటి సందర్భం ఎదురైనప్పటికీ ప్రశాంతంగా లెక్కింపు ప్రక్రియ పకడ్బందీగా నమోదయ్యేలా చూసుకోవాలని, గందరగోళానికి గురి కావద్దని అన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎవరికి



సెల్ ఫోన్ అనుమతి లేదని, కౌంటింగ్ కేంద్రం వద్ద అవసరమైన తనిఖీ నిర్వహించేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రానికి ప్రతి ఒక్కరూ తప్పని సరిగా గుర్తింపు కార్డు తీసుకుని రావాలని, కౌంటింగ్ ఏజెంట్లతో ఎటువంటి సంభాషణలు పెట్టుకోవద్దని, ప్రశాంతంగా వ్యవహరించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కౌంటింగ్ హాల్లో 14 కౌంటింగ్ టేబుల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఖమ్మం అసెంబ్లీ సెగ్నెంట్ లో మాత్రం 18 టేబుళ్లు ఏర్పాటు ఉంటుందని, ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్ ఒక బృందంగా విధులు




నిర్వహిస్తారని, ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కి 3 రిజర్వ్ బృందాలు, 3 పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు బృందాలు అందుబాటులో ఉంటాయని అన్నారు. కంట్రోల్ యూనిట్ లెక్కింపు ప్రారంభానికి ముందు కంట్రోల్ యూనిట్ పూర్తిగా చెక్ చేసుకోవాలని, కంట్రోల్ యూనిట్ యొక్క పింక్ సీల్, గ్రీన్ ఫీల్డ్ చెక్ చేసి కౌంటింగ్ ఏజెంట్లకు చూపించాలని, కంట్రోల్ యూనిట్ లో నమోదైన మొత్తం ఓట్లు, ఫారం 17సి నందు నమోదైన ఓట్లు సరి చూసుకోవాలని, తేడా వస్తే వెంటనే సదరు కంట్రోల్ యూనిట్ ను సహాయ రిటర్నింగ్ అధికారికి అప్పగించాలని కలెక్టర్ అన్నారు. కంట్రోల్ యూనిట్ లో క్లాక్ ఎర్రర్ వస్తే కొత్త బ్యాటరీ వేసి ఆన్ చేయాలని, అప్పటికి క్లాక్ ఎర్రర్ వస్తే సహాయ రిటర్నింగ్ అధికారికి అప్పగించాలని, కంట్రోల్ యూనిట్ లో ఎటువంటి ఇబ్బందులు వచ్చినా వెంటనే రిటర్నింగ్ అధికారికి సమాచారం అందించాలని అన్నారు. కంట్రోల్ యూనిట్ లో నమోదైన మొత్తం ఓట్లు, ఫారం 17సి నందు నమోదైన ఓట్లు ట్యాలీ చేసుకొని రిజల్ట్ బటన్ ప్రెస్ చేయాలని, కౌంటింగ్ ఏజెంట్లకు ఫలితాలు చూపించి వాటిని నిర్దేశించిన నమూనాలో నమోదు చేయాలని, టేబుల్ వద్ద కౌంటింగ్ పూర్తయిన తర్వాత, ఆ రౌండ్ వివరాలు సహాయ రిటర్నింగ్ అధికారి వెల్లడించిన తర్వాత మాత్రమే తదుపరి రౌండ్ కౌంటింగ్ ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. కంట్రోల్ యూనిట్ల ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత వివి ప్యాట్ల లెక్కింపు ప్రారంభమవు తుందని, వివి ప్యాట్ల ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిబంధనల ప్రకారం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ.టి.పి.బి.ఎస్ విధానం ద్వారా సర్వీస్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో శిక్షణ నోడల్ అధికారులు, పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కౌంటింగ్ అధికారులకు విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించారు. శిక్షణ ఇవిఎం యంత్రాలతో మాక్ కౌంటింగ్ నిర్వహించి, కౌంటింగ్ ప్రక్రియ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారులు ఆదర్శ్ సురభి, బి. సత్యప్రసాద్, జి. గణేష్, జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీవో సన్యాసయ్య, శిక్షణ నోడల్ అధికారి కె. శ్రీరామ్, సహాయ శిక్షణ నోడల్ అధికారి మదన్ గోపాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొండా దంపతుల వివాహ మహోత్సవం



**వరంగల్, మే 29 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలో గల రంగసాయి పేటలోని 42వ డివిజన్ లో డివిజన్ అధ్యక్షులు ఎలుగు సాంబేషం ఆధ్వర్యంలో కొండా దంపతులపెళ్లి రోజు సందర్భంగా కేక్ కట్ చేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కెడల పద్మ జనార్ధన్ హాజరై కేక్ కట్ చేశారు అనంతరం కేక్స్ స్వీట్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆవునురి కుమార్ కంచ మల్లయ్య గౌడ సాంబయ్య బత్తిని వీరభద్రయ్య జీనుక రమేష్ కర్ర కుమార్ పూసల కిరణ్ పోశాల మల్లికార్జున్ శంకేసి అనిల్ వలుప దాసు కృష్ణ కాంగ్రెస్ మహిళా నాయకురాలు బి.విజయ చిట్ల హేమలత మునుకుంట్ల విజయ అంబటి రమ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కొండా దంపతుల వివాహ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు

# చొరబాటుదారుల పరం అవుతున్న బెంగాల్ ప్రజల అవకాశాలు

- బెంగాల్లో బిజెపికి అనూహ్యస్పందన లభిస్తోంది
- మళ్లీ కేంద్రంలో మోడీ ప్రభుత్వమే వస్తోంది
- చివరి ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ వెల్లడి





**కోల్‌కతా, మే 29 (నిఘా న్యూస్):** పశ్చిమబెంగాల్ వ్యాప్తంగా ఈసారి కనీవినీ ఎరుగనంతగా బీజేపీకి ప్రజల మద్దతు కనిపిస్తోందని, ప్రజల ఆదరణ అనూహ్యంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మరోసారి మోదీ సర్కార్ వస్తుంది' అనే స్పష్టమైన సందేశాన్ని ప్రజలు ఇచ్చారని అన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని మధురాపూర్ బుధవారం జరిగిన భారీ బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ, కోల్‌కతాలో జరిపిన రోడ్‌షోలో ప్రజలు చూపిన ఆదరణ ఎన్నటికీ మరిచిపోనని చెప్పారు. "2024 ఎన్నికల్లో కోల్‌కతాలో వీరితో పాల్గొంటున్న చివరి సమావేశం ఇది. ఇక్కడి నుంచి ఒడిశా, పంజాబ్ వెళ్తున్నాను. గురువారం సాయంత్రంతో ప్రచారం ముగుస్తుంది. ఇవాళ వీరీ నుంచి వచ్చిన స్పందన చూస్తుంటే వీరీ ఆశీస్సులు నావెంటే ఉన్నాయని బలంగా నమ్ముతున్నాను' అని ప్రజలను ఉద్దేశించి మోదీ అన్నారు. 'వికసిత్ భారత్' దిశగా ఇండియా పయనం సాగిస్తోందని, అందుకోసం వికసిత్ బెంగాల్ చాలా కీలకమని చెప్పారు. ఇది సాధ్యం కావాలంటే ఇదే విజన్ ఉన్న ఎంపీలను గెలిపించుకోవాలని, తద్వారా తమకు ఆశీస్సులు అందించాలని ప్రధాని కోరారు. బుజ్జగింపు రాజకీయాల కోసం తృణమూల్ కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగంపై దాడి చేస్తోందని ప్రధాని మండిపడ్డారు. ఓబీసీల హక్కులను ఊడలాక్కుని ముస్లింలకు రిజర్వేషన్ కల్పించాలనుకుంటోందన్నారు. ఓబీసీ సర్టిఫికెట్లను కోల్‌కతా కోర్టు రద్దు చేసిందని, జూన్ 1న వికసిత్ బెంగాల్‌కు ప్రజల ఓట్లే కీలకమని చెప్పారు. బెంగాల్ ప్రజలకు ఉద్దేశించిన అవకాశాలను చొరబాటుదారుల పరం కానున్నాయని మోదీ హెచ్చరించారు. సీఏఏను టీఎంసీ ఎందుకు టీఎంసీ వ్యతిరేకిస్తోందని ప్రశ్నించారు. చొరబాటుదారులకు ఇక్కడ సుస్థిరస్థానం కల్పించాలనే ఆలోచనే ఇందుకు కారణమని మోదీ వివరించారు.

## బాంబు బెదిరింపు కేసులో నిందితుడి అరెస్ట్



**హైదరాబాద్, మే 29 (నిఘా న్యూస్):** ప్రజాభవన్ బాంబు బెదిరింపు కేసులో నిందితుడు అరెస్ట్ హైదరాబాద్ ప్రజా భవన్‌కు నిన్న బాంబు బెదిరింపు కాల్ వచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ముషీరాబాద్‌కు చెందిన శివరామకృష్ణ అనే వ్యక్తి మద్యం మత్తులో ఈ ఫోన్ కాల్ చేసి బెదిరించినట్టు గుర్తించారు. శివరామకృష్ణను అదుపులోకి తీసుకున్న పంజాగుట్ట పోలీసులు అతడిని విచారిస్తున్నారు. కాగా నిన్న బాంబు బెదిరింపు కాల్ రాగా పోలీసులు విస్తృత తనిఖీలు చేశారు.



**జూన్ ఒకటవ తేదీ శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా ఘట్కేసర్ భజరంగ్ దళ్ సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే హనుమాన్ శోభాయాత్రకు గోషామహల్ ఎమ్మెల్యే శ్రీ రాజా సింగ్ ను కలిసి ఆహ్వాన పత్రిక అందజేసిన ఘట్కేసర్ భజరంగ్ దళ్ వ్యవస్థాపక అధ్యక్షులు పసులది చంద్రశేఖర్ ముదిరాజ్.**

*-ఘట్కేసర్ మే 29 (నిఘా న్యూస్):*

# ప్లాస్టిక్ రహిత జోన్‌గా.. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్

- ప్లాస్టిక్ ఫ్రీ జోన్‌గా మార్చేందుకు కార్యాచరణ
- అధికారులతో సీమక్షలో సిఎస్ శాంతికుమారి



**హైదరాబాద్, మే 29 (నిఘా న్యూస్):** జూలై నెలాఖరులోగా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ను పూర్తిగా ప్లాస్టిక్ రహిత జోన్‌గా మార్చేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌ను ప్లాస్టిక్ ఫ్రీ జోన్‌గా మార్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై బుదవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో అటవీ, పంచాయతీరాజ్, కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో సీఎస్ సమావేశమై చర్చించారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ప్రాంతంలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగంపై నిషేధం అమలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు. కాగితపు సంచులు, గుడ్డ/జనపనార సంచులు, విస్తరాకులు మొదలైన పర్యావరణ అనుకూల ఉత్పత్తుల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని నివారించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎలాస్టిక్ వినియోగాన్ని నివారించి ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడానికి అమ్రాబాద్ అటవీ ప్రాంతంలో అదనపు చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ వీడియాలలో ప్రచారంతో పాటు పంచాయతీలు, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. టైగర్ రిజర్వ్ ఏరియాలో ఎలాస్టిక్ వాడకంపై నిషేధం గురించి హైవే వెంట ఉన్న స్థానిక వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలోని నాలుగు ఆవాసాల్లో నివాసముంటున్న ప్రజలను తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. హరితనిధి కింద ఉన్న నిధులను సంబంధిత వార్షిక సంవత్సరంలోనే వినియోగించు కోవాలని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని మైసమ్మ దేవాలయంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించేందుకు చర్యలు తీసుకోవాలని ఎండోమెంట్ శాఖ అధికారులను సీఎస్ సూచించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ ముఖ్యకార్యదర్శి వాణీ ప్రసాద్, పంచాతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఖఅఅఈ ఆర్.యం. డోబ్రియాల్, టీఎస్‌పీసీబీ సభ్య కార్యదర్శి బుద్ధ ప్రకాష్ జ్యోతి, కమిషనర్ ఎండోమెంట్స్ హనుమంత రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

- ప్రభుత్వ అధికారులకు ఎలక్షన్ కోడ్ వర్తించదా..?
- ఎలక్షన్ కోడ్ నియమ నిబంధనలు సామాన్యులకు మాత్రమేనా
- ఎలక్షన్ కోడ్ ఉల్లఘించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన రాష్ట్ర హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి డా.కానుగంటి రాజు



హైదరాబాద్, మే 29 (నిఘా న్యూస్): సాదారణంగా ఎన్నికలు అంటే వివిధ నియమ నిబంధనలు ఉంటాయి. ఆ నియమ నిబంధనలు రాష్ట్ర ప్రజలందరికే కాకుండా ప్రభుత్వ అధికారులకు కూడా వర్తిస్తుంది. అయితే నేటి కాలంలో కొంతమంది ప్రభుత్వ అధికారులు ఎన్నికల నియమనిబంధనలను కొట్టిపాడేస్తు ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తున్నారు. ఇలాంటి వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోదా, లేక ప్రభుత్వ అధికారులు చేసే తప్పులు ప్రభుత్వానికి కనబడడం లేదా ఆయన నిలదీశారు. కొన్ని సంఘటనలు చూస్తున్నప్పుడు ప్రస్తుతం తెలుగు రాష్ట్రల్లో చాలా వరకు ఎన్నికల నియమనిబంధనలను తుంగలో తొక్కేస్తున్నారు. కొందరు బాడాబాబులు ప్రభుత్వ అధికారులు ఎన్నికల నియమ నిబంధనలు తొక్కేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చాలా మంది సోషల్ మీడియాలో కూడా వాపోతున్నారు. అయినప్పటికీ ఎలక్షన్ కమిటీ కొన్నింటిని చూసి చూడనట్టు వదిలేస్తుంది. దీంతో సామన్య ప్రజలకు ఎలక్షన్ కమిటీపై పూర్తిగా నమ్మకం పోయే అవకాశం ఉంది. ప్రజలకు పూర్తి నమ్మకం రావాలంటే అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలి. తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న ఈ తప్పిదాలను ఎలక్షన్ కమిటీ వెంటనే సర్దిద్దాలి. తెలంగాణలో రాష్ట్రంలో వివిధ డిపార్టెంట్స్‌లో డిపుటేషన్‌పై ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు తిరిగి డిపార్మెంట్ లో చేరాలని దాదాపు 16 మందికి ఆర్డర్ వచ్చింది. అయితే ఈ పదాహేరు మందిలో ఒక్కే ఒక్కడు అన్నట్టు ఒక్కరే జాయిన్ అయ్యారు. ఇట్టి విషయంపై మిగితా వారిపై చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అభ్యర్థి డా. కానుగంటి రాజు.. ఎలక్షన్ కమిటీతో పాటు. ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డికి లేఖ రాయడం జరగింది. అంతేకాదు. సామన్య ప్రజలపై ఒత్తిడి చేసే అధికారులు బాడాబాబులపై ప్రభుత్వ ఉద్యోగులపై ఎందుకు ఒత్తిడి చెయ్యారు. ఎందుకు వారిపై చర్యలు తీసుకోరు అని ప్రశ్నించారు. ఎలక్ష కోడ్ అంటే అందరికీ ఉంటుందని కేవలం సామన్య ప్రజలే పాటిస్తే అది ఎలక్ష న్ కోడ్ ఎందుకు అవుతందని తను ఆవేదన వ్యక్తం చేశారు. తప్పు ఎవరిదైన తప్పే అని తప్పోఒప్పులు వ్యక్తులను ఉద్యోగాలను బట్టి కాదు, నియమ నిబంధనల అధారంగా గుర్తించాలని ఆయన లేఖలో రాశారు. నలుగురికి చెప్పవల్సిన ప్రభుత్వ అధికారులే తప్పు చేస్తే ప్రజలకు ఏం చెబుతారన్నారు. ఎన్నికల నియమనిబంధనలు అందరికీ సమానంగా వర్తిస్తాయని తప్పు చేసిన వారిపై కఠినంగా శిక్షలు వర్తిస్తాయి. వర్తించాలి అని ఆయన లేఖలో కోరారు. ఎలక్షన్ కమిటీ నియమ నిబంధనలను ఉల్లంఘించిన 15మంది ప్రభుత్వ ఉద్యోగులను వెంటనే సరెండర్ చేయాలన్నారు. సామన్య ప్రజలు తప్పును ప్రశ్నించడానికి తమ వంతుగా బయటికి రావాలన్నారు. తప్పును తప్పు అని చెప్పడానికి భయపడకుడదని మన బాధలు మనమే తీర్చుకోవాలి. మన సమస్యలను మనమే ప్రభుత్వానికి తెలియజేయాలి. ఇందుకు మీరు స్వతహాగ ముందుకు రావాలని కోరారు. మీరు చేసే మంచి పనులకు నేను ఎప్పుడు మీలో ఒకరిగా మీతోనే ఉంటానని ఈ సందర్భంగా డా.కానుగంటా రాజు తెలిపారు.

# విద్యాసంస్థల దోపిడీలో..
# అధికారులకు భాగస్వామ్యం

- ప్రైవేటు పాఠశాలల ఆగడాలపై ముఖ్యమంత్రి దృష్టి సారించాలి
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్




**ఉప్పల్, మే 29(నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యా దోపిడీ చేస్తున్నాయని ఫీజుల పేరిట లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నరని అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హెచ్చరించారు.

బుధవారం ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఉప్పల్, భరత్ నగర్ ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు చిన్న అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య పేద వారికి అందని ద్రాక్షగా మారిందని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను అంగడి సరుకుగా మార్చాయని పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్ ఫీజు,ట్యూషన్ ఫీజు, హాస్టల్ ఫీజు, బుక్స్ ఫీజులంటు లక్షలాది రూపాయలు దోచుకుంటున్నారని తెలంగాణ లో కార్పొరేట్ శ్రీ చైతన్య, నారాయణ, ఇతర విద్యాసంస్థలకి విద్యాశాఖ అధికారులు వత్తాసు పలకడం ద్వారా వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, ఎటువంటి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా యథేచ్ఛగా విద్యా వ్యాపారం చేస్తున్నారని, ఒకే కళాశాల అనుమతి పేరు మీద పదుల సంఖ్యలో కళాశాలలు నడుపుతున్నారని, ఇప్పటికే ఇంటర్ బోర్డు విద్యార్థులకు సెలవులు ప్రకటించినప్పటికీ వారి ఆదేశాలను తుంగలో తొక్కుతూ కార్పోరేట్ విద్యాసంస్థలు తరగతులు నిర్వహిస్తున్నారు.

విద్యాశాఖ అధికారులు పూర్తిగా వారి కబంధ హస్తాల్లో చిక్కుకొని వారు చేస్తున్న ఆగడాలకు మద్దతు పలుకుతున్నారని అన్నారు. ఫీజుల నియంత్రణ చట్టం పటిష్ఠంగా అమలు చేయకుండా గత ప్రభుత్వం కాలయాపన చేయడం జరిగింది.

పాఠశాల విద్య ఫీజుల నియంత్రణపై తిరుపతి రావు కమిటీ వేసి దాని విషయాలు బహిర్గతం చేయలేదు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వ్యవస్థని పూర్తి ప్రక్షాళన చేసి, ఫీజుల నియంత్రణపై, కార్పోరేట్ విద్యాసంస్థల ఆగడాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్, జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్, ఆఫీస్ బేరర్లు అరవింద్, సాయి, నరేష్ , ఉప్పల్ మండల అధ్యక్ష, కార్యదర్శి విద్యా సాగర్, వినయ్ నాయకులు వినయ్ శివ బన్నీ భరత్ కర్ణాకర్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# మందు బాబులకు
# నెలవైన సెట్విన్ కేంద్రం






**పీర్జాదిగూడ, మే 29 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సెట్విన్ ప్రాంగణంలో మందుబాబులు కూర్చుని మద్యం తాగి అక్కడే ఖాళీ బాటిల్లను వదిలేసి వెళ్తున్నారు. సెట్విన్ ప్రాంగణము పక్కనే మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం కలదు. సెట్విన్ ప్రాంగణములోకి మందుబాబులు ఎలా రాగలుగు తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రాంగణము గేటుకు తాళాలు వేయరా, రక్షణ సిబ్బంది లేదా, మరి ఎవరు పట్టించుకోవాలి, అధికారులే కదా, మరి వారు ఏమి చేస్తున్నారు. ఇలాంటి ప్రశ్నలు ఎన్నో ప్రజల మనసులో ఉత్పన్నమవుతున్నాయి.

కార్పొరేషన్ సిబ్బంది, ప్రక్కనే ఉన్న సెట్విన్ ప్రాంగణంలోకి చొచ్చుకొని వస్తున్న మందు బాబులను అదుపు చేయలేక పోతున్నారనే విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. మద్యం బాబులు సాయంత్రం కాగానే మద్యం సీసాలను, వాటర్ బాటిల్లను, తినుబండారాలను తీసుకుని వచ్చి సెట్విన్ ఆవరణలో ఏర్పాటు చేసిన కుర్చీలపై కూర్చొని జల్సాలు చేస్తున్నారు. ఒకవైపు కార్పొరేషన్ మరొకవైపు పోలీస్ స్టేషన్ ఉన్నా కూడా పదుల సంఖ్యలో మందుబాబులు భయం లేకుండా వచ్చి వెళుతున్నట్టు అక్కడ వాతావరణం తెలియజేస్తున్నది. ఆవరణలో పోగైన ఖాళీ మద్యం సీసాలను చూస్తే ఎలాంటి భద్రత ఉన్నదో అర్థమవుతున్నది. ఎలాంటి రక్షణ లేక సెట్విన్ కేంద్రం అనాథగా కనిపిస్తున్నది. అన్ని వృత్తి విద్యా కోర్సులను నేర్పిస్తున్న సెట్విన్ కేంద్రంలో అనేక విలువైన పరికరాలు, సామాగ్రి ఉన్న ఎలాంటి రక్షణ భద్రత చర్యలు చేపట్టక పోవడం శోచనీయం. మున్సిపల్ కార్యాలయంలో రాత్రి విధుల్లో ఉండే ఉద్యోగులు వీరికి సహకరిస్తున్నారేమోనని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తక్షణమే సెట్విన్ కేంద్ర నిర్వాహకులు స్వీయ భద్రత, పోలీసు సహకారం తీసుకొని సెట్విన్ కేంద్రముకు రక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

# హైదరాబాద్ చేరుకున్న చంద్ర బాబు

సీఎం సీఎం అంటూ నినాదాలు చేసిన టిడిపి నేతలు



**శంషాబాద్, మే 29 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ముగిశాక విదేశీ పర్యటనకు వెళ్లిన టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు. బుధవారం శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. విమానాశ్రయానికి చేరుకొని టీడీపీ నేతలు పార్టీ కార్యకర్తలు చంద్రబాబుకు ఘన స్వాగతం పలికారు.

సీఎం సీఎం అంటూ నినాదాలు చేశారు. విమానాశ్రయం మొత్తం చంద్రబాబు అభిమానులతో కిక్కిరిసి పోయింది. అక్కడి నుంచి నేరుగా తన నివాసానికి వెళ్లారు.

# విద్యుత్ సబ్ స్టేషన్‌లో రాసలీలలు

కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్న పోలీసులు



**జంగారెడ్డి గూడెం, మే 29 (నిఘా న్యూస్):** ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం టౌన్ యందు గల పర్రెడ్డిగూడెం సబ్ స్టేషన్ యందు షిఫ్ట్ ఆపరేటర్ గంగు మహేష్ రెడ్డి ఉద్యోగం నుండి తొలగించారు. బుధవారం ఉదయం మూడు గంటల ప్రాంతంలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో గ్రామస్తులు విద్యుత్ స్టేషన్ వరకు వెళ్లారు. విద్యుత్ సబ్ స్టేషన్ లో విధుల్లో ఉన్న ఆపరేటర్ మద్యం మత్తులో ఓ మహిళతో నగ్నంగా ఉండటం చూసి ప్రజలు ఆశ్చర్య పోయారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు సమాచారం అందించడంతో సత్వరమే సదరు ఆపరేటర్ను శాశ్వతంగా ఉద్యోగం నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆపైన పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించారు.

# ఎంఐఎ క్రికెట్ విజేతగా ఏకే47 జట్టు




**బాలాపూర్, మే 29, (నిఘా న్యూస్):** తాహెర్ అహ్మద్ ఆధ్వర్యంలో జరిగిన ఎంఐఎ క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలైన ఏకే47 జట్టుకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న యేల్మేటి అమరేందర్ రెడ్డి ట్రోఫీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువతలో క్రీడా నైపుణ్యం తక్కువ లేదని, సరైన అవకాశాలు వస్తాయి వారు తమ ప్రతిభ కనబరుస్తారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారులకు కావలసిన వనరులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా మతిన్ షరీఫ్ రషీద్ ఖాన్, జల్పల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అహ్మద్ బాం, మురళి జగన్ గౌడ్ జగదీష్ గౌడ్, సలీం, అబూబిన్, క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.

# నూతన క్రిమినల్ చట్టాలపై అవగాహన



**మేడ్చల్, మే 29(నిఘా న్యూస్):** నూతనంగా ప్రవేశపెట్టిన క్రిమినల్ చట్టాలపై పోలీస్ సిబ్బందికి మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ధ్రువ కాలేజీలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మేడ్చల్ డిసిపి నరసింహారెడ్డి, ఎసిపి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ , సూరారం, దుండిగల్ కు సంబంధించిన పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జూన్ 4న... ఊరేగింపులు ర్యాలీలపై నిషేధం



**అనకాపల్లి, మే 29(నిఘా న్యూస్):** జూన్ 4వ తేదీన ఎన్నికల కౌంటింగ్ పురస్కరించుకుని ఊరేగిం పులు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించ కూడదని వీటిపై నిషేధం విధించినట్లు నక్కపల్లి ఎస్ రాయవరం సిఐ విజయ్ కుమార్ అప్పన్న తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కౌంటింగ్ ముగిసే వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని కౌంటింగ్ ఫలితాల అనంతరం ఎటువంటి ఉద్రేక కవ్వింపు చర్యలకు పాల్పడకూడదు అని సూచించారు. ప్రజలు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.

# పోలీసులను సస్పెండ్ చేయండి

- దీక్షలోనున్న హనుమాన్ భక్తులపై లాఠీచార్జి దారుణం
- సనాతన దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షులు యామాన్ సింగ్



**హైదరాబాద్, మే 29 (నిఘా న్యూస్):** ఇటీవల కరీంనగర్‌లో జరిగిన హనుమాన్ ర్యాలీ పైన పోలీసులు లాఠీ చార్జి చేయడం దురదృష్టకరవం అని ఆయన ఉన్నారు. హనుమాన్ భక్తుల పైన లాఠీచార్జిని చేసిన పోలీసు వాళ్లందరిని సస్పెండ్ చేయాలని సనాతన దేవాలయాల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు యామన్ సింగ్ డిమాండ్ చేస్తున్నారు. భారతదేశంలో హనుమాన్ భక్తుల పైన ప్రభుత్వం కక్ష కట్టిందని దీక్షలోనున్న హిందూ భక్తులను పోలీసులు అరెస్టు చేయడం చాలా బాధాకరమైన విషయమని ఆయన ఖండించారు.

# వేయికోట్ల... ప్రభుత్వ స్థలాన్ని
# కాపాడిన ఎమ్మార్వో




- 9.36 ఎకరాల భూమిని కొల్లగొట్టేందుకు ప్రయత్నం
- కబ్జా రాయుళ్ళ ఆగడాలు అరికట్టిన అధికారులు
- గజం స్థలం కూడ అన్యాక్రాంతం కానివ్వం
- గండిపేట తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి



**గండిపేట, మే 29 (నిఘా న్యూస్):** గండిపేట మండలం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధం గూడ 51 సర్వే నంబర్లో ఉన్న 9.36 గుంటల ప్రభుత్వ భూమి కాజేసేందుకు ఓ రాజకీయ నాయకుడు పన్నాగం పన్నాడు.గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికారులను మచ్చిక చేసుకుని పాస్ బుక్కులను సృష్టించి సుమారు వేయి కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూమిని కబ్జా చేశాడు. ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని స్థానికుల నుండి ఉన్నతాధికారులకు పదుల సంఖ్యలో ఫిర్యాదులు అందడంతో రంగంలోకి దిగిన రెవిన్యూ యంత్రాంగం జిల్లా కలెక్టర్ శశాంక్ కు భూమి కబ్జాపై నివేదిక ఇవ్వడంతో పరిశీలించిన కలెక్టర్ అక్రమంగా పాస్ బుక్కులను పొందాడని నిర్ధారణకు వచ్చి పాస్ బుక్కులను రద్దు చేయడం జరిగిందని తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి చెప్పారు.వీరి ఆగడాలను పసిగట్టిన రెవిన్యూ యంత్రాంగం అప్రమత్తమై బుధవారం ఉదయం నార్సింగి ఎసిపి ఇన్స్పెక్టర్ ఇతర పోలీస్ సిబ్బంది సహకారంతో రెవిన్యూ అధికారులు సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని జేసిబి సహకారంతో భూమి చుట్టూ ఏర్పాటు చేసిన బ్లూ షీట్స్ అలాగే లోపల వేలసిన షెడ్డులను పూర్తిగా తొలగించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వానికి చెందిన ఓ రాజకీయ నేత తన పలుకుబడిని ఉపయోగించి అక్రమంగా వేయి కోట్ల ప్రభుత్వ భూమిని ఖాజేయాలను కున్నాడని వారి ఆటలు ఏమాత్రం సాగనివ్వలేదని చెప్పారు.మండలంలో ఏక్కడ కూడ ప్రభుత్వానికి సంబంధించిన గజం స్థలం కూడ అన్యాక్రాంతం అవకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.పోలిసు అధికారులతో పాటు రెవిన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థి ఆత్మహత్య



**ధర్మపురి, మే 29 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం నాయకంపల్లి తండా గ్రామానికి చెందిన పదవ తరగతి విద్యార్థి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. నాయకంపల్లి తండా గ్రామానికి చెందిన మైనేని రవి కూతురు మానస ఇటీవల పదవ తరగతి ఫలితాలలో జీపీఏ 6.3తక్కువ మార్కులు వచ్చాయన్న బాధతో ఇంటిలో ఎవరు లేని సమయంలో ఇంటిలో వాసానికి లుంగీతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. కూతురు మరణాన్ని చూసి వారి తల్లిదండ్రులు బోరున విలపించారు. విద్యార్థి ఆత్మహత్యతో నాయకంపల్లి తండాలో విషాద ఛాయలు నెలకొన్నాయి. మానస తండ్రి రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ధర్మారం ఎస్సై టి సత్యనారాయణ కేసు నమోదు చేశారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com